



REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 120 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (13-11-2022) | పేజీలు : 10

## ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు మంచి రోజులు తీసుకొస్తుంది

**శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశం**

**అనంతరం మీడియాతో మాట్లాడిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్**



**విశాఖపట్నం, (జనస్వరం) :** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో రాష్ట్ర విషయాల పట్ల చర్చించామని, కచ్చితంగా ఇది రాష్ట్ర భవిష్యత్తుకు మంచి రోజులు తెచ్చే సమావేశం అని జనసేన అధ్యకుడు పవన్ కళ్యాణ్ తెలియచేశారు. ఆంధ్రప్రదేశ్ పర్యటనకు విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని విశాఖపట్నంలోని ఐఎన్ఎస్ చోళలో శుక్రవారం రాత్రి పవన్ కళ్యాణ్ కలిశారు. అనంతరం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "దాదాపు 8 సంవత్సరాలు తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలవడం సంతోషంగా ఉంది. 2014 ఎన్నికల ముందు నరేంద్ర మోదీతో కలిసి ఎన్నికల ప్రచారం తర్వాత మళ్లీ మోదీని కలవలేదు. ఇప్పుడు రాష్ట్ర పర్యటన సందర్భంగా రెండు రోజులు క్రితం ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ఫోన్ కాల్ వచ్చింది. మోదీని కలవాలని చెప్పడంతో ఈ రోజు ఆయనతో పలు విషయాల పట్ల చర్చించాం. రాష్ట్రంలోని వివిధ అంశాలను, పరిస్థితులను మోదీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వాటిపై నా వద్ద ఉన్న సమాచారాన్ని ఆయనతో పంచుకున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రజలు బాగుండాలి అన్నదే ప్రధాని ఆకాంక్ష. తెలుగు ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలన్నదే మోదీ కోరుకున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో శ్రీ నరేంద్ర మోదీతో ఈ సమావేశం జరిగింది. కచ్చితంగా దీని ఫలితాలు ఆంధ్రప్రదేశ్ బాగు కోసం, భవిష్యత్తు కోసం ఉంటాయి" అన్నారు. పవన్ కళ్యాణ్ వెంట పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఉన్నారు.

# రాష్ట్రంలోనే అతి పెద్ద స్కాం జగనన్న కాలనీలు

- **అధికార పార్టీ నాయకులు కోట్లు దోచుకున్నారు.**
- **ప్రభుత్వ అవినీతిని బట్టబయలు చేయడానికే జనసేన సోషల్ ఆడిట్ ఈ నెల 12, 13, 14 తేదీల్లో 'జగనన్న ఇళ్లు పేదలందరికీ కన్నీళ్లు' పేరుతో కార్యక్రమం**
- **#JaganannaMosam హ్యాష్ ట్యాగ్ తో ఫోటోలు, వీడియోలు అప్ లోడ్ చేయండి**
- **ప్రభుత్వ అవినీతి, నిర్లక్ష్యాన్ని ప్రపంచానికి చూపిద్దాం**
- **హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్**

**హైదరాబాద్, (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ల పేరుతో చేపడుతున్న జగనన్న కాలనీలు అతి పెద్ద స్కాం అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. భూమి కొనుగోలు, మౌలిక వసతులు పేరిట వేల కోట్లు అవినీతి చేశారన్నారు. జగనన్న కాలనీల పేరిట పేద వాడికి జరిగిన అన్యాయాన్ని ప్రపంచానికి తెలియజేయాలనే ఉద్దేశంతో అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 12, 13, 14 తేదీల్లో 'జగనన్న ఇళ్లు – పేదలందరికీ కన్నీళ్లు' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తీసిన ఫోటోలు, వీడియోలను #JaganannaMosam హ్యాష్ ట్యాగ్ ద్వారా సోషల్ మీడియాలో పోస్టు చేసి ప్రభుత్వ తీరును






ఎండగట్టాలని కోరారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఒక చోట ఈ కార్యక్రమంలో పాల్గొని జగనన్న కాలనీలను పరిశీలిస్తారని తెలిపారు. బుధవారం హైదరాబాద్ పార్టీ కార్యాలయం నుంచి వీడియో విడుదల చేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "పేదలందరికీ ఇళ్లు పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 28 లక్షల 30వేల మందికి ఇళ్లు నిర్మించి ఇస్తామని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి హామీ ఇచ్చారు. అందులో భాగంగా తొలి విడతలో 18,63,552 గృహాలు 2022 జూన్ నాటికి నిర్మించి పేదలకు అందిస్తామని చెప్పారు. ఆయన చెప్పిన గడువు ముగిసి ఐదు నెలలు కావొస్తోంది. రాష్ట్రంలో ఎక్కడా కూడా ఒక్క ఇల్లు కూడా పేదలకు ఇచ్చిన దాఖలాలు లేవు.


**భూ సేకరణలో దోపిడీ**

జగనన్న కాలనీల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 68,677 ఎకరాలను ప్రభుత్వం కొనుగోలు చేసింది. రూ.10 నుంచి రూ.20 లక్షలు విలువ చేసే ఎకరా భూమిని రూ. 70 లక్షలు నుంచి కోటి రూపాయలు పెట్టి కొనుగోలు చేశారు. సుమారు రూ.23,500 కోట్లు వెచ్చించి ఈ భూములు కొన్నారు. ఇందులో వందల కోట్లు చేతులు మారాయి. అలాగే మౌలిక సదుపాయాలు కోసం మరో రూ.34 వేల కోట్లు ప్రభుత్వం కేటాయించింది. ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసినా జగనన్న కాలనీల్లో తాగునీరు, రోడ్లు వంటి కనీసం మౌలిక సదుపాయాలు లేవు. గృహ నిర్మాణ పథకానికి నిధులన్నీ కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవే. ఈ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఇసుకను మాత్రమే ఉచితంగా అందిస్తోంది. అది కూడా ఇసుక రవాణాకు అయ్యే ఖర్చు లబ్ధిదారుడే భరించాలని కండీషన్ పెట్టింది. ఇస్తున్న ఇసుక కూడా ఎక్కడ నుంచి తెచ్చుకోవాలో స్పష్టత ఇవ్వడం లేదు. 2022 జూన్ నాటికి 18,63,552 గృహాలు నిర్మిస్తామని చెప్పిన నాయకులు... ఇప్పటి వరకు కేవలం

వివరాలు 4 లో ...







WWW.JANASWARAM.COM

జనస్వరం

# హిందీయేతర భాషల అణచివేతకు నిరసనగా భారత రాష్ట్రపతికి విజ్ఞాపన

ఉన్నట్టుండి సాధారణ సాంకేతిక ఉన్నత విద్యల బోధనలూ, కేంద్ర ప్రభుత్వ సర్వీసుల ప్రవేశ పరీక్షలూ హిందీలోకి మార్చే తొందరపాటు ప్రయత్నం ఒకటి సాగుతున్నట్లు వస్తున్న వార్తలు తెలుగు రాష్ట్రాలలోని ప్రజలను, తనలాంటి తెలుగు భాషాభిమానులను మిక్కిలి ఆందోళన కలిగిస్తున్నాయని సిపిఐ ఎంఎల్ కమ్యూనిస్టు పార్టీ సెక్రటరీ, ప్రజా నేస్తం కామ్రేడ్ బోరన్నగారి నేతాజీ సుభాష్ భారత రాష్ట్రపతి గారికి పంపిన మహా విజ్ఞాన లేఖ ద్వారా పేర్కొన్నారు.

– కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న తప్పుడు నిర్ణయం హిందీయేతర భాషా ప్రజలకు, ముఖ్యంగా తెలుగు విద్యార్థులకు చాల నష్టాన్ని కలుగ చేస్తుందని ఈ నిర్ణయం భారత రాజ్యాంగ స్ఫూర్తికి వక్రీకరణగా పేర్కొన్నారు.

– అనేక భాషా జాతుల ప్రజలున్న భారతదేశంలో తెలుగుతో సహా 22 భాషలను భారత రాజ్యాంగ చట్టం గుర్తించింది. అని హిందీ, ఇంగ్లీషు భాషలను కేంద్ర ప్రభుత్వ పరిపాలనకు అధికార (Official & Associate Official) భాషలుగా ఉపయోగిస్తున్నారు. కొంతకాలం తెలుగు మాధ్యమంలో ఉన్నత విద్యను బోధించినప్పటికీ, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో అన్ని స్థాయిల విద్యార్థులు ఎక్కువ శాతం ఇటీవల కాలంలో ఇంగ్లీషు మాధ్యమంలోనే విద్య నేర్చుకుంటున్నారని, ప్రస్తుతం 3. హిందీ భాష గురించి పార్లమెంటరీ స్థాయీ సంఘం తీసుకున్న పై నిర్ణయం వలన తెలుగు విద్యార్థులకు ఇంగ్లీషు ద్వారా గోడదెబ్బ, హిందీ ద్వారా చెంపదెబ్బ తగిలే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

– ప్రజాస్వామిక యుగస్ఫూర్తిని అనుసరించి భాషలన్నీ సమానమైనవే అనే సూత్రీకరణనూ, ఒకనాటి కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన అలాంటి హామీలనుపై సిఫారసు పూర్తిగా నిరాకరిస్తోందని పేర్కొన్నారు.

– ఈ తరహా సిఫార్సులు చేసే ముందు సమస్త భాషల ప్రజల నడుమ చర్చ జరగాలని, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో ప్రజాస్వామికంగా చర్చించి, అసెంబ్లీలలో ఆమోదం పొందాలని, చివరకు భారత పార్లమెంటులో విస్తృతంగా చర్చలు జరిపిన పిదప ఒక ప్రజాస్వామిక నిర్ణయం తీసుకోవాలని తెలిపారు.

– మార్పులు ఏవైనా జరగవలసి ఉంటే క్రింద స్థాయి నుండిపై స్థాయికి ఒక క్రమంలో అమలు జరగాలి తప్ప ఆకస్మిక నిర్ణయాలు చాలామందిని నష్టపరుస్తాయని స్పష్టం చేశారు.

– తల్లి భాషలో చదువులను, పరిపాలనను, ప్రవేశ పరీక్షలను తెలుగు భాషాభిమానులుగా మేము స్వాగతిస్తున్నామని మహా విజ్ఞాపన లేఖలో తెలిపారు.

– కేంద్రీయ సర్వీసులలో ప్రవేశ పరీక్షలకు అన్ని గుర్తింపు పొందిన మాతృభాషలకు అవకాశం ఉండాలన్న తెలుగు భాష ప్రేమికుడు బోరన్నగారి నేతాజీ సుభాషన్న, 60 ఏళ్లకు పూర్వం పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీ ప్రకారం హిందీయేతర ప్రాంతాల వారు కోరుకున్నంత కాలం, కేంద్ర – రాష్ట్ర పరిపాలనకు సంధాన భాష (Link Language) గా ఇంగ్లీషు కొనసాగాలని డిమాండ్ చేశారు. విద్య నుండి తెలుగు మాధ్యమం (మీడియం)లో చదువులు లేని పరిస్థితి అమలు జరుగుతోందని తెలిపారు.

– ప్రపంచ వైజ్ఞానిక శాస్త్రాల అధ్యయనానికి తప్పనిసరి అవసరమైన ఇంగ్లీషు భాషను మాతృభాషల ద్వారా నేర్పే నైపుణ్యవంతమైన మంచి సులువు పద్ధతులను అమలు పరచాలని కోరారు.

– కేంద్రీయ సర్వీసులలోనూ, సంస్థలలోనూ ఆయా భాషల జనాభా దామాషా (proportionate) ప్రాతిపదికన విద్యా, ఉద్యోగ అవకాశాలు ఉండాలని విజ్ఞప్తి చేశారు.

– తెలుగు రాష్ట్రాలలో ఈనాటికీ తెలుగులో పరిపాలన జరగని పరిస్థితిలోనూ, తెలుగు మాధ్యమంలో బోధన లేకపోవడం వల్లనూ కేంద్ర ప్రభుత్వ సర్వీసులలో, పోటీ పరీక్షలలో, కేంద్రీయ విశ్వవిద్యాలయాల చదువులలో రాణించ లేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

– హిందీ మాతృభాషలో పరీక్షలు రాయగలిగే పోటీదారులతో సమంగా పోటీలో నిలవలేకున్నారని ఇటువంటి పరిస్థితుల్లో అందరూ ఇంగ్లీషు భాషలోనే ఉమ్మడి పరీక్షలు రాసే పద్ధతి ఇంకా కొనసాగాలన్నారు. లేకుంటే తెలుగుతో సహా అన్ని భాషల విద్యార్థులకు శిశు విద్యా బోధన కాలము నుండి వారి వారి మాతృభాషల మాధ్యమంలోనే కనీసం ఇంటర్మీడియట్ స్థాయి వరకు బోధించే పద్ధతి మొదట అమలు జరిగేట్లు చూసి, ఆ తర్వాత మాత్రమే పై సూచనలు అమలులోకి తేవాలని పేర్కొన్నారు.

– హిందీ యేతర విద్యార్థులకు పనిగట్టుకుని అననుకూల పరిస్థితులను సృష్టించే పనికి కేంద్ర ప్రభుత్వం పూనుకోకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

– కేంద్ర హోం శాఖా మంత్రి ఆధ్వర్యంలో పనిచేస్తున్న పార్లమెంటరీ స్థాయి అధికార భాషా కమిటీ సిఫార్సులను అమలు చేయకుండా ప్రజాస్వామిక చర్చల ద్వారా నిర్ణయాలు జరిగేటట్లు చూడమని గౌరవ రాష్ట్రపతికి తెలుగు రాష్ట్రాల ప్రజల తరఫున తెలుగు భాష ప్రేమికుల తరఫున ప్రజా నేస్తం తెలుగు భాష పరిరక్షణ ఉద్యమకారుడు సిపిఐ ఎంఎల్ కమ్యూనిస్టు పార్టీ బోరన్నగారి నేతాజీ సుభాష్ చంద్రబోస్ 9848540078 భారత రాష్ట్రపతికి రాసిన మహా విజ్ఞాపన లేఖలో సుభాషన్న విజ్ఞప్తి చేశారు.

– భారతీయ భాషలన్నీ సమానమే అనే ప్రజాస్వామిక సూత్రానికి భిన్నంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం హిందీ యేతర భాషల పట్ల వివక్ష చూపుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

– కేంద్ర ప్రభుత్వం చూపుతున్న హిందీ పక్షపాత, తెలుగు భాష వ్యతిరేక విధానాలకు నిరసనగా, భారత రాష్ట్రపతికి తెలుగు భాషా అభిమానులు, ప్రజా ఉద్యమకారులు, కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు భారత రాష్ట్రపతికి పోస్ట్ కార్డుల ద్వారా లేఖలు పంపాలని విజ్ఞప్తి చేశారు.

## ఎడిటోరియల్

– మాతృభాష పరిరక్షణకు.. సరిహద్దులతో నిమిత్తం లేకుండా, కుల, మత, రాజకీయ, ప్రాంతాలకు అతీతంగా తెలుగు వారందరి బాధ్యతగా, ప్రతి ఒక్కరి కర్తవ్యంగా స్వీకరించాలని తెలుగు భాషాభిమాన్యుడు, ప్రతి క్షణం ప్రజాహితం కోరుకునే వామపక్ష ప్రజాతంత్ర, అభ్యుదయ వాది, తెలుగు భాష ప్రేమికుడు, వాస్తవిక వాది, ఉద్యమకారుడు, సామాజిక పరివర్తకుడు, కుల నిర్మూలన కోసం, మతసామరస్యం కోసం.. గత మూడు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న నూతన ప్రజాస్వామిక విప్లవకారుడు కామ్రేడ్ బోరన్నగారి నేతాజీ సుభాషన్న 8328277285 సమస్త తెలుగుజాతి ప్రజలకు తెలుగు భాష ప్రేమికుడు, మాతృభాష పరిరక్షణ ప్రచారకుడు, అక్షర సైనికుడు సుభాషన్న విజ్ఞప్తి చేశారు.

'ఇండియా అంటే భారత్ – ఇది రాష్ట్రాల సమాఖ్యగా ఉంటుంది' అనే వాక్యంతో భారత రాజ్యాంగం ప్రారంభమవుతుంది. కానీ ఆచరణలో కేంద్రం దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని పేర్కొన్నారు. 'దేశమంతా ఒకే భాష, ఒకే సంస్కృతి' అనే నినాదంతో హిందీ భాషా సంస్కృతుల్ని మిగతా భాషా జాతులపై రుద్దే ప్రయత్నం చేస్తున్నదని ప్రజా బంధువు అవార్డు గ్రహీత బోరన్నగారి నేతాజీ సుభాషన్న కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థల బోధనలో, జాతీయ స్థాయి ఉద్యోగాల నియామక పరీక్షల్లో హిందీకి ప్రాధాన్యం ఇవ్వడం ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. ఇది పైకి భాషకు సంబంధించిన విషయంగా కనిపించినా, వాస్తవానికి ఆధిపత్య స్థాపన కోసం అధికారాన్ని దుర్వినియోగం చేసే చర్యగా అర్థం చేసుకోవాలని తెలుగుభాష ప్రేమికులకు, మాతృభాషల అభిమానులకు బోరన్నగారి నేతాజీ సుభాషన్న తెలిపారు.

**బోరన్నగారి నేతాజీ సుభాష్ చంద్రబోస్**






# రోజు రోజుకి పెరుగుతున్న జనసేన గ్రాఫ్ : చిల్లపల్లి శ్రీనివాసరావు

**- ఇప్పటంలో ఇళ్ల కూల్చివేత**

**- జనసేన సానుభూతిపరులను భయపెట్టడమే లక్ష్యం**

**- భారత రాజ్యాంగాన్ని, జాతీయ నాయకులను అపహాస్యం చేస్తున్న వైసీపీ పాలన**

**- రాష్ట్రంలో ఎక్కడ తట్టెడు మట్టి వేయలేడు కానీ ఇప్పటంలో 120 అడుగుల రోడ్డు?**

**మంగళగిరి, (జనస్వరం) :** కక్ష్య సాధింపు కోసమే ఇళ్ల కూల్చివేత అని జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్, మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆయన అధ్యక్షతన ఆదివారం ఇప్పటం గ్రామంలో జరుగుతున్న పరిమాణాలు, వైసీపీ రాష్ట్ర మంత్రివర్గం చేస్తున్న తప్పుడు ప్రచారాలు పై జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డిపార్ట్మెంట్ వాళ్లకి, పోలీస్ సిబ్బందికి నిన్నటి పవన్ కళ్యాణ్ పర్యటనకి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వైసీపీ ప్రభుత్వం వాళ్లకి ఇప్పటం గ్రామం మీద ఎందుకు ఇంత కక్ష, దాదాపుగా 30 సంవత్సరాల నుంచి ఇప్పటం గ్రామానికి ఒక బస్సు సౌకర్యం లేదు, కనీస సౌకర్యాలు లేవు గాని, ఈ వైసీపీ వాళ్లకి 120 అడుగుల రోడ్డు కావాలంటు ఇళ్లను కూల్చడం, కక్షపూరితమైన చర్య అని విమర్శించారు. జనసేన పార్టీ ఆవిర్భావ సభకు భూములిచ్చారనే కక్షతోనే పోలీసులు పవన్ కళ్యాణ్ ను ఇప్పటం వెళ్లకుండా అడ్డుకున్నారని, ఇప్పటంలో కేవలం గోడలు తొలగించినట్లు వైసిపి నేతలు చెబుతున్నారని కానీ వాస్తవానికి గ్రామాన్ని వల్లకాడులా మార్చారని విమర్శించారు. సరైన రీ సర్వే బ్లూ ప్రింట్ లేకుండా రహదారి విస్తరణ చేస్తూ రోడ్డు మధ్యలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను వదిలేయటం అభివృద్ధా అని ప్రశ్నించారు. వైసిపి మంత్రులు ఇప్పటం వస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించిన రూ.50 లక్షలతో నేరుగా ఆయనే వచ్చి అభి వృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేస్తారని పేర్కొ న్నారు. ఎప్పటికీ ఇప్పటం గ్రామ ప్రజలకు రైతు లకు జనసేన పార్టీ అండగా ఉంటుందని ఈ సంద ర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయ శేఖర్, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు, పొన్నూరు నియోజకవర్గ నాయకురాలు పార్వతి నాయుడు, యర్ర బాలెం గ్రామ అధ్యక్షులు కాపరౌతు సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ పోరాటపటిమ, సిద్ధాంతాలు నచ్చి వందలాదిగా పార్టీలో చేరిక



**విజయవాడ, (జనస్వరం) :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 55వ డివిజన్ నుంచి పల్లంటి ఆది బాబు, సురేంద్ర, మోహన్, రమేష్, వెంకటేష్, అత్తిలి సాయి, సుభాని, అల్లి మధు, రాజేష్, నాగబాబు, సుధీర్, శ్రీను, సుమంత్ మరియు 25 మంది స్థానిక డివిజన్ అధ్యక్షులు సోమి గోవింద్ నేతృత్వంలో జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నాయకత్వ పటిమా, సిద్ధాంతాలు, భావజాలం నచ్చి పార్టీలోకి చేరారని వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని, త్వరలో వీరందరికీ స్థానిక డివిజన్ కమిటీలో మంచి స్థానం కల్పిస్తామని డివిజన్ లో పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని, స్థానిక ప్రజా సమస్యల పరిష్కార దిశగా కష్టించు పనిచేయాలన్నారు. కార్యక్రమం నిర్వహించుకునేందుకు సహకరించిన బొబ్బరి కొండల రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## చిల్లపల్లి యూత్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

**మంగళగిరి, (జనస్వరం) :** నిడమర్రు గ్రామానికి చెందిన పత్తిపాటి పోషణ కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉన్న కారణంగా జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నిడమర్రు గ్రామంలో పత్తిపాటి పోషణ నివాసానికి వెళ్లి వారి కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిల్లపల్లి యూత్ సభ్యులు కట్టె పోగు నవీన్ కుమార్, పర్వతం మధు, నందం మోహన్ రావు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## అత్యాచారయత్నం చేసిన చిన్నారిని పరామర్శించిన పోతిన వెంకట మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకుడు షేక్ చాంద్ బాషా కుమార్తెపై అత్యాచారయత్నం మానవ మృగం హాఫిజ్ మస్తాన్ చేతిలో అత్యాచారాయత్నానికి గురైన పాత రాజరాజేశ్వరి పేటకు చెందిన ఆరు సంవత్సరాల చిన్నపిల్లను పాత ప్రభుత్వ ఆసుపత్రిలో జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ పరామర్శించారు. చిన్న పిల్ల తల్లిదండ్రులును షేక్ చాంద్ భాషతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకుడు షేక్ చాంద్ బాషా కుమార్తె పై అత్యాచారయత్నం జరిగిందని, చాంద్ బాషా వైసీపీకి చెందిన వాడిని ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావుకి ఫోన్ చేసిన స్పందించలేదని, సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని గడపగడపకి వెల్లంపల్లి శ్రీనివాస్ రావుతో తిరిగానని, తన కష్టం తెలిసిన కనీసం స్పందించలేదని, తన ఆవేదనను జనసేన పార్టీ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ ముందు వెలిబుచ్చారు. బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో సయ్యద్ మోబినా, సయ్యద్.షాహీనా తదితరులు పాల్గొన్నారు.

## గుణపర్రు గ్రామంలో జనంలోకి జనసేన



**ఉంగుటూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ ఉంగుటూరు నియోజకవర్గ ఇంచార్జి పత్సమట్ల ధర్మరాజు ఆధ్వర్యంలో ఉంగుటూరు నియోజకవర్గ, నిడమర్రు మండల గుణపర్రు గ్రామంలో జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీరవాసరం జనసేన పార్టీ జెడ్పీటీసీ గుండా జయప్రకాష్ నాయుడు హాజరయ్యారు.

# నారీస్వరం

## జగనన్న ఇల్లు - పేదలకు కన్నీళ్లు #JagannannaMosam

ఆహారం, ఆరోగ్యం, విద్య, వైద్యం, గృహం ఇవి ప్రతి ఒక్కరి జీవితంలో సాధారణ అవసరాలు, కనీస మౌలిక సదుపాయాలు. అన్ని అవసరాలు తమ ఆర్థిక స్థోమతను బట్టి తీర్చుకునే ప్రతి పేద వాడి కల సొంత ఇల్లు. ఆ సొంత ఇంటి కల తీరటానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందుతుంది అంటే తమ కల నెరవేర్చుకునేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తారు. అదే ప్రభుత్వం ఎన్నికల హామీలలో “నవరత్నాలు – పేదలందరికీ ఇల్లు” ఆ కార్యక్రమంలో భాగంగా 25 లక్షలమందికి ఉచితంగా ఇల్లు కట్టి స్తామంటే సామాన్యులు ఆశ పడకుండా ఉంటారా ఇస్తామంటే ఆశ – కొడ తారంటే భయం ఉండటం సహజం.

ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 2 ఏళ్లకు తొలి దశ గృహ నిర్మాణాలకు శ్రీకారం చుట్టినా చాలా చోట్ల ఇంటి ఆకారం కూడా పూర్తిగా రూపు దిద్దుకోలేదు. కేటాయించిన వాటిలో 10 శాతం కూడా పూర్తి చేయలేదు. “ఏ వంక అంటే వేలు వంక’ అని కొన్నాళ్లు కోవిడ్ పేరిట నెట్టుకొచ్చారు. ఇక స్థల నిర్ణయం, ఇళ్ల నిర్మాణం పరిస్థితి చూస్తే నిలువెత్తు నిర్లక్ష్యం సాక్షాత్కారిస్తుంది. ఉచితంగా ఇస్తున్నాం అని మొక్కుబడిగా లోతట్టు ప్రాంతాలలో, ఊరికి దూరంగా దారి, విద్యుత్తు, రవాణా వంటి సరైన సౌకర్యాలు కూడా లేని ప్రాంతాల్లో స్థలాలను కేటాయించారు. పట్టణ ప్రాంతాల్లో 50 గజాలు, గ్రామీణ ప్రాంతాల్లో 72 గజాలు స్థలాలు ఇచ్చారు.

ఇళ్ల నిర్మాణానికి 3 రకాల పద్ధతులను సూచించింది

1. లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవడం,
2. లబ్ధిదారులకు నిర్మాణ సామగ్రి అందించడం
3. ప్రభుత్వం పూర్తిగా ఇంటిని నిర్మించి ఇవ్వడం

ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం నిర్ణయించిన మొత్తం రూ. 1.80 లక్షలు. కనీస సౌకర్యాలతో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవాలంటే దానికి కనీసం రెట్టింపు ఖర్చు అవుతుంది. ఇల్లు కట్టుకునే నిర్మాణ సామగ్రి, ఇనుము, సిమెంట్ బస్తాలు, ఇసుక, కూలీ రేట్లు విపరీతంగా పెరిగి సామాన్యులకు భారంగా మారిపోయాయి కాబట్టి ఎక్కువగా 3 ఆప్షన్ ని ప్రజలు కోరుకున్నారు. గతంలోని యూనిట్ ధర కంటే తక్కువగా నిర్ణయించి ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు కేటాయిస్తారు. ఈ పథకాలకు గాను UrbanLevelBodies కింద పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇంటికి కేంద్ర ప్రభుత్వం పిఎంఎవై అర్బన్ హౌసింగ్ స్కీం కింద రూ. 1.50 లక్షలు ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం వాటా 30 వేల రూపాయలు. గ్రామీణ ప్రాంతాల్లో Urban Development Authorities కింద ఇల్లు కట్టుకుంటే కేంద్ర ప్రభుత్వ వాటా రూ.1.50 లక్షలు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వాటా రూ.30 వేలు ఇస్తారు. గత ప్రభుత్వం పిఎం ఎవై అర్బన్–ఎన్టిఆర్ పథకంలో ఇల్లు నిర్మాణానికి పట్టణ పేదలు ఎస్సీ, ఎస్టీలకు కేంద్రం వాటా రూ.1.50 లక్షలు, రాష్ట్రం వాటా రూ.లక్ష కలిపి రూ.2.50 లక్షలు ఇచ్చేవారు. ఇతరులకు కేంద్రం వాటా రూ.1.50 లక్షలు, రాష్ట్రం వాటా రూ.50 వేలు కలిపి రూ.2 లక్షలు ఇచ్చేవారు. గ్రామీణ ప్రాం తాల్లో కట్టుకునే ఇంటికి కేంద్రం వాటా రూ.1.50 లక్షలు, ఎన్ఆర్ఇజిఎస్ కింద రూ.50 వేలు కలిపి రూ.2 లక్షలు ఇచ్చేవారు. కేంద్రం వాటా లేకు ండా నిర్మించే ఎన్టిఆర్ ఇళ్లకు మాత్రం రూ.1.50 లక్షలు రాష్ట్ర ప్రభు త్వమే నిధులు కేటాయించేవారు. వైసిపి ప్రభుత్వం మాత్రం అన్ని వర్గాల ప్రజలకు ఒకే రకంగా రూ.1.80 లక్షల యూనిట్ విలువగా నిర్ణయించటం వల్ల ఎస్సీ, ఎస్టీలకు రూ.70 వేలు, ఇతరులకు రూ.20 వేలు అందకుండా చేశారు. ఎన్నికల హామీ ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షలు ఇస్తామని చెప్పి మాట తప్పింది.

చెప్పాము కాబట్టి చేయక తప్పదు అనే ధోరణి లో జగనన్న కాలనీలు మొదలు పెట్టిన ప్రభుత్వం 10 శాతం కూడా పూర్తి చేయలేక చేతులు ఎత్తేసింది. కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం తమ వాటా విడుదల చేయకపోవడం వలన రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణానికి పెద్ద అడ్డంకి. ప్రభుత్వం దాస్తున్న వాస్తవం. ఇళ్ళు ఉచితంగా కట్టిస్తామని చెప్పి విడతల వారీగా స్థలాలు ఇవ్వడం, 3 రకాల ఆప్షన్స్ ఇచ్చి, నిబంధనలు పెట్టడం, నిర్మాణం చేపట్టకపోతే స్థలం వెనక్కి తీసుకుంటామని ప్రజలపై వత్తిడి తేవడం వైసిపి ప్రభుత్వం యొక్క లోపభూయిష్టమైన విధానాలు చిత్త శుద్ధి లేని పథకాల అమలుకు అద్దం పడుతుంది. స్థల సేకరణ, కేటాయింపు, విధానాలు, ఇసుక కూపన్లు, సిమెంట్ బస్తాలు పంపిణీ నిధులు కేటాయింపు ప్రతి దశలో వివాదాలు ఎక్కువ చోటు చేసున్న పథకం.

- నారీస్వరం

# టిడ్కో ఇళ్లకు సీఎం జగన్ గ్రహణం పట్టింది

- నగరంలో 12000 మంది పేద ప్రజల సొంత ఇంటి కల వైసీపీ ప్రభుత్వంలో సాకారం కాదు.
- జగన్ ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ల గృహప్రవేశాలు జరగవు
- వడ్డీలు వాయిదాలు కట్టలేక లబ్ధిదారులు తలలు పట్టుకుంటున్నారు.
- పిచ్చి మొక్కలు పెరిగి అడవిని తలపిస్తూ విష సర్పాలకు ఆవాసంగా మారి నిర్మాణస్యంగా ఉండడం వలన అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిపోయాయి.
- పరిశీలన నివేదిక పవన్ కళ్యాణ్ కి సమర్పిస్తాం
- కేంద్రం పథకం రాష్ట్ర పథకం లాగా వైసిపి వారు కలరింగ్ ఇస్తున్నారు.
- ఇల్లు పూర్తి చేసి ఇస్తామని చెప్పి లబ్ధిదారుల మీదే భారం వేసిన మోసకారి జగన్
- విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్

**విజయవాడ, (జనస్వరం) :** జక్కంపూడి లో ఉన్న టిడ్కో గృహ సముదాయాన్ని మైలవరం ఇంచార్జ్ అక్కల.గాంధీతో కలిసి విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జనసేన పార్టీ జెండా దిమ్మ వద్ద జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుంచి భారీ ర్యాలీగా జక్కంపూడి షాబాద్ లో ఉన్న టిడ్కో గృహ సముదాయాన్ని విజయవాడ, మైలవరం నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు వీర మహిళలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోతిన వెంకట మహేష్, అక్కల గాంధీలు విలేకరులతో మాట్లాడుతూ నగరంలో పేద సామాన్య ప్రజలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని, గత ప్రభుత్వ హయాంలో జక్కంపూడి లో 10624 టిడ్కో ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, అందులో భాగంగా 8284 ఎల్లా నిర్మాణం దాదాపుగా 70 శాతం నుంచి 90 శాతం పూర్తయిందని, 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విజయవాడ నగరంలో ఒక్కరికి కూడా టిడ్కో ఇళ్లను కేటాయించలేదని, లబ్ధిదారులు సుమారు 12,000 మంది



సొంత ఇంటి కల నెరవేరుతుందని అప్పులు చేసి గత ప్రభుత్వంలో పాతికవేలు, 50,000, లక్ష రూపాయలు చెల్లించారు. నేడు వాటికి వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని, ఇల్లు అందజేయకుండానే బ్యాంకు రుణం ఇచ్చారని చెప్పి వాయిదాలు చెల్లించాలని రికవరీల పేరుతో బ్యాంకు వారు వేధింపులకు గురి చేస్తున్నారని, సొంత ఇంటి కల నెరవేరడం ఏమోగానీ ఇల్లు రాకపోయినా వడ్డీలు వాయిదాలు చెల్లించడం పేదలకు తలకు మించిన భారం అవుతుందని, ఒక్క రూపాయికే టిడ్కో ఇల్లు రిజిస్ట్రేషన్ చేయించి అందజేస్తామన్న జగన్ హామీ నీటి మీద రాతలు అయిందని, టిడ్కో ఇళ్లకు వైసీపీ గ్రహణం పట్టిందని, ఇది ఎప్పటికీ వీడుతుందో? పట్టణ ప్రాంత పేద ప్రజల సొంత ఇంటి కల ఈ ప్రభుత్వంలో నెరవేరదని, జగన్ ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ల గృహప్రవేశాలు జరగవని, మౌలిక సదుపాయాలైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సూయజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, స్ట్రాము వాటర్ డ్రైనేజ్, వాటర్ పైప్ లైన్లు, వాటర్ ట్యాంకుల నిర్మాణం జరగలేదని, మూడున్నర సంవత్సరాలుగా ఇక్కడ పనులు జరగకపోవడం వలన ఈ గృహ సముదాయం మొత్తం అడవిలాగా మారిపోయిందని, పిచ్చి మొక్కలు పెరిగి అద్దాలు పగిలిపోయి అడవిని తలపిస్తూ విష సర్పాలకు ఆవాసంగా మారి నిర్మాణస్యంగా ఉండడం వలన అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిపోయాయని, ప్రభుత్వం రాబోయే రెండు నెలల్లో పనులన్నీ పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయకపోతే వేలాదిమంది లబ్ధిదారులతో కలిసి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గడపగడపకు కార్యక్రమంలో టిడ్కో ఇళ్లకు గురించి మహిళలు ప్రశ్నిస్తే వారిపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రయోగిస్తున్నారని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని టిడ్కో ఇళ్లకు ఇల్లు ఇవ్వడం చేతకాదు గాని కేసులు పెట్టడం మాత్రం వైసీపీకి బాగా అలవాటుగా మారిపోయిందన్నారు. ఇటువంటి పనికిమాలిన ప్రభుత్వం అతి తొందరలోనే కూలిపోతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి వంశీకృష్ణ, షేక్. అమీర్ భాష, నాగబాబు, వేంపల్లి గౌరీ శంకర్, కొరగంజి రమణ, పొట్నూరి శ్రీనివాసరావు, వెన్న శివశంకర్, బొమ్ము రాంబాబు సింగినం శెట్టి రాము గుప్తా, పోలిశెట్టి తేజ చింతల లక్ష్మి, ఆకుల రవిశంకర్, సోమి గోవింద్, భవానీ ప్రసాద్, సాయి నాగ్, కింబూరి కృష్ణ, ఏలూరి సాయి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే అతి పెద్ద స్కాం జగనన్న కాలనీలు

(మొదటి పేజీ తరువాయి)

లక్ష 52వేల ఇళ్లను మాత్రమే నిర్మించారు. ఇంత దయనీయ పరిస్థితి ఎందుకొచ్చింది? పేదలను ఎందుకింత దగా చేశారు? ప్రజలకు సమాధానం చెప్పాలి.

**ప్రతిపక్ష పార్టీగా ఆ బాధ్యత మాపై ఉంది**

జగనన్న ఇళ్లు పేరిట గత మూడున్నరేళ్లుగా జరుగుతున్న దోపిడీని ప్రపంచానికి తెలియజే యాల్సిన బాధ్యత ప్రతిపక్ష పార్టీగా జనసేనపై ఉంది. 2020లో పులివెందుల, కాకినాడ, విజయనగరంలో బగనన్న కాలనీలకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. పైలాన్ వేశారు. జూన్ 2022 కల్లా తొలి విడత ఇళ్లను పూర్తి చేస్తామని చెప్పారు. గడువు దాటినా దీని గురించి ముఖ్యమంత్రి మాట్లాడటం లేదు. ఈ నెల 12, 13 తేదీల్లో స్థానికంగా ఉన్న జగనన్న కాలనీలను సందర్శించి ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించాలి. 14వ తేదీన పథకం లబ్ధిదారుల జాబితా, వారికి ఏ మేరకు నిధులు విడుదల చేశారు, మౌలిక సదుపాయాల కల్పన ఖర్చులు లాంటి అంశాలపై సోషల్ ఆడిట్ చేస్తారు. గతంలో రహదారుల దుస్థితిపై గుడ్ మార్నింగ్ సీఎం సార్ హ్యాష్ ట్యాగ్ తో సోషల్ మీడియాలో ఏ విధంగా ఫోటోలు, వీడియోలు అప్ లోడ్ చేశామో... అదే విధంగా #JaganannaMosam అనే హ్యాష్ ట్యాగ్ తో ఇళ్ల దుస్థితి, కాలనీల పరిస్థితి, గృహనిర్మాణ లబ్ధిదారుల బాధలను తెలియజేసే ఫోటోలు, వీడియోలు అప్ లోడ్ చేయాలని జనసేన శ్రేణులకు, అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. స్థానిక నాయకులు, జనసైనికులు, వీరమహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ మోసాలను ఎండగట్టాల"ని కోరారు.

# జగనన్న కాలనీలు సాకారం కాని పేదల సొంతింటి కల : మాకినీడి శేషుకుమారి



**పార్వతీపురం, (జనస్వరం) :** జగనన్న ఇల్లు – పేదలందరికీ కన్నీళ్లు అనే సామాజిక పరిశీలన కార్యక్రమంలో భాగంగా 12వ తేది మొదటిరోజు కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి మాకినీడి శేషుకుమారి నియోజవర్గంలో గ్రామల్లో అవినీతి వైసీపీ ప్రభుత్వము ఏర్పాటు చేసిన జగనన్న కాలనీని పరిశీలించి అక్కడ పరిస్థితులను తెలుసుకోవడం జరిగింది. గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన భూములను ఆమె పరిశీలించారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో ఇల్లు కట్టుకోవడం దేవుడేరుగ ముందు ఇక్కడికి రావడానికి సరైన రహదారి కూడా లేదు స్థానిక ఎమ్మెల్యే సొంత బంధువుల లాభం కొరకు ఊరికి దూరంగా ఉన్న భూములను మార్కెట్ రేటు కంటే ఎక్కువకు కొనుగోలు చేసి ప్రభుత్వ ఖజానాను దుర్వినియోగం చేశారన్నారు. ఇటు ప్రజలకు కూడా న్యాయం చేయకుండా మూడున్నర సంవత్సరాలు వట్టి కాగితం చూపించి కొంతమందికి వారి స్థలం కూడా చూపించకుండా కాలం వెళ్లబోశారు. ఇప్పటికైనా నిద్రపోయిన ప్రభుత్వ యంత్రాంగం మేలుకొని పట్టలు ఇచ్చిన లబ్ధిదారులకు న్యాయం చేయాలని, వారి సొంత ఇంటి నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. గడప గడపకు కాదు మీరు ఇచ్చిన స్థలాల్లో కూర్చుని చూడండి వాటి పరిస్థితి మీకు అర్థమవుతుంది వర్షం వస్తే వాహనాలపై కాదు పడవ మీద రావాల్సి ఉంటుందని అన్నారు. తాటిపర్తి గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన స్థలాలను పరిశీలించి స్థానిక లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాటీపర్తి గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన స్థలాలకు ఇరువైపులా హై టెన్షన్ వైర్లు, స్థలం మధ్యలో ఓఎన్జిసి గ్యాస్ పైపులు, కనీసం స్థలాలను కేటాయించారని, లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవడం కూడా ఆసక్తి చూపటం లేదని ఈ వైఖరిని మీరు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించవల్సి వుంటుందని ఆమె విమర్శలు గుప్పించారు. అనంతరం కొడవలి గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన జగనన్న కాలనీలను పరిశీలించి స్థానిక లబ్ధిదారులను వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంత అక్రమాలకు పాల్పడిందో ఈ గ్రామానికి ఇచ్చిన స్థలాలు నిదర్శనం అని దాదాపు ఊరికి పది కిలోమీటర్ల దూరంలో కనీసం రోడ్డు సదుపాయం కూడా లేకుండా కొండల మధ్యలో ఇచ్చారు అన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు మండల ప్రెసిడెంట్ రామకృష్ణ వల్లి రామకృష్ణ, పుణ్యమంతుల మూర్తి, గోపు సురేష్ బుర్రా సూర్యప్రకాష్,దాసం కొండబాబు, మేళం బాబీ, యండ్రపు శ్రీనివాస్, సామినీడి అప్పారావు, అడబాల వీర్రాజు,నక్క నారాయణ మూర్తి, గారపాటి శివ కొండారావు, పెద్దింటి శివ, పప్పినీడి దుర్గాప్రసాద్, నామ శ్రీకాంత్, నాయకులు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే! అట్రాసిటీ కేసులు పెడతారా?

- "గడపగడపకు మన ప్రభుత్వం" టిడ్కో ఇల్లు ఎప్పుడు ఇస్తారని అడగడమే నేరమా?
- విజయవాడ 47వ డివిజన్ జనసేనపార్టీ అధ్యక్షుడు వెంపల్లి గౌరీ శంకర్



**విజయవాడ, (జనస్వరం) :** ప్రశ్నిస్తే.. అట్రాసిటీ కేసులు పెడతారా..? "గడపగడపకు మన ప్రభుత్వం"లో టిడ్కో ఇల్లు ఎప్పుడు ఇస్తారని అడగడమే నేరమా..? అని విజయవాడ 47వ డివిజన్ జనసేనపార్టీ అధ్యక్షుడు వెంపల్లి గౌరీ శంకర్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సమస్యల గురించి అడిగితే అట్రాసిటీ కేసులు పెడతారా అని ప్రశ్నించారు. అనంతరం బాధిత మహిళా మాట్లాడుతూ "గడపగడపకు మన ప్రభుత్వం" ద్వారా ఇంటికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే తనను బయటకు పిలిచి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగినట్లు తెలిపారు. దీంతో ఆ మహిళా టిడ్కో ఇళ్లకు డబ్బులు కట్టి చాలా ఏళ్లు అయిందని, అవి ఎప్పుడు ఇస్తారని అడిగారు. వస్తాయి అమ్మా.. కంగారు పడితే ఎలా.. అని అన్నారు. చాలా ఏళ్లుగా ఎదురు చూస్తున్నాం సర్.. త్వరగా వచ్చేలా చూడండి అని ప్రాధేయపడిరది. వెంటనే పక్కన ఇంకో మహిళా ముందుకు వచ్చి అడగొద్దు అని చెప్పాం కదా అమ్మ అని అన్నారని తెలిపారు. ఈ లోపు ఇంకో వచ్చి వీళ్లు జనసేన పార్టీ చెందిన వారు అన్నగానే ఎమ్మెల్యే సిరియస్ అయి నీకు టిడ్కో ఇళ్లు ఎలా వస్తుందో చూస్తాను అని అన్నారని తెలియజేశారు. వెంటనే వెనుక ఉన్న సీఐను పిలిచి తమపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయామని చెప్పి వెళ్లిపోయారని తెలియజేశారు. పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. టిడ్కో ఇంటి గురించి మాట్లాడితే ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. డివిజన్ అధ్యక్షుడు వెంపల్లి గౌరీ శంకర్ మాట్లాడుతూ అధికార పార్టీ నిర్వహిస్తున్న "గడపగడపకు మన ప్రభుత్వం" ప్రజల్లోకి వస్తుంటే భయబ్రాంతులకు గురవుతున్నారని తెలియజేశారు. "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహిస్తున్నారంటే ప్రజలు ఇళ్లల్లో నుంచి బయటకు రాలేని పరిస్థితికి తీసుకువచ్చారని ఎద్దేవా చేశారు. ఎవరైనా ప్రశ్నిస్తే ఇలా అక్రమ కేసులు బనాయించి బెదిరిపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రౌడీ రాజకీయాలకు చరమగీతం పాడి.. 2024లో జనసేనపార్టీని గెలిపించి పవన్ కల్యాణ్ ను సీఎం చేస్తే రాష్ట్రానికి మేలు జరుగుతుందని తెలిపారు.

# ఇది జగనన్న ఇళ్ల పథకంలా లేదు.. ఇల్లు గుల్ల పథకంలా ఉంది : వాసగిరి మణికంఠ

**గుంతకల్ (జనస్వరం) :** జగనన్న కాలనీల పేరట ప్రభుత్వ అవినీతిని బట్టబయలు చేయడానికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో పట్టణాధ్యక్షుడు బండి శేఖర్ అధ్యక్షతన "జగనన్న ఇల్లు- పేదలందరికీ కన్నీళ్లు" అనే కార్యక్రమం ద్వారా గుంతకల్ పట్టణం ధోని ముక్కల రోడ్డులో గల జగనన్న కాలనీ, టిక్కో ఇళ్ల సముదాయాలను సామాజిక పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ జగనన్న కాలనీల పేరిట పేదవాడికి జరిగిన అన్యాయాన్ని ప్రపంచానికి తెలియజేసే ఉద్దేశ్యంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మరియు పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సూచనలతో గుంతకల్ లోని జగనన్న కాలనీలని పరిశీలించి ప్రస్తుత పరిస్థితి గురించి తీసిన ఫోటోలు, వీడియోలను డిజిటల్ మీడియాలో #JaganannaMosam జగనన్నమోసం అనే హ్యాష్ టాగ్ ద్వారా సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ప్రభుత్వ తీరును ఎండకడతామని తెలిపారు. పేదలందరి ఇళ్ల పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 28 లక్షల 30 వేల మందికి ఇల్లు నిర్మించి ఇస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు హామీ ఇచ్చారు. అందులో భాగంగా తొలి విడతలో 18,63,552 గృహాలు 2022 జూన్ నాటికి నిర్మించి పేదలకు అందిస్తామని చెప్పారు. ఆయన చెప్పిన గడువు ముగిసి 5 నెలలు కావస్తుంది రాష్ట్రంలో ఎక్కడా కూడా ఒక ఇల్లు కూడా పేదలకు ఇచ్చిన దాఖలాలు లేవు.



# వైసీపీ ప్రభుత్వంలో మైనారిటీ కార్పొరేషన్ నిధులు పక్కదారి పట్టాయి

**-పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కాగానే అర్హులైన ప్రతి ముస్లింకి 10లక్షల రూపాయల సబ్సిడీ ఋణాలిస్తాం**

**-పవనన్న ప్రభుత్వంలో ప్రతిభ కల్గి పదిమందికి ఉపాధి చూపే యువతకు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా 10లక్షల రూపాయల పెట్టుబడి సాయం ఇస్తాం**

**-పవనన్న ప్రజాబాటలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి**



**నెల్లూరు సిటీ (జనస్వరం) :** నియోజకవర్గం లో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమాన్ని 175వ రోజున 42వ డివిజన్ ఖుద్దూస్ నగర్ 2వ వీధిలో జరిగింది. ఈ ప్రాంతం లో ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్య లు తెలుసుకుని పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలకు కార్పొరేషన్ ద్వారా అందాల్సిన ఋణాలు అందకుండా ఉచితాల పేరుతో ప్రక్కదారి పట్టాయన్నారు. దీంతో స్వయం ఉపాధి పొందే మైనారిటీ యువత ప్రభుత్వ సబ్సిడీ సాయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కాగానే ముస్లిం మైనారిటీలను ఆదుకునే విధంగా అర్హులైన ప్రతి కుటుం బానికి పది లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఋణాలు అందిస్తామన్నారు. అదేవిధంగా ప్రతిభ కలిగి పదిమందికి ఉపాధి చూపగల యువతకి పవ నన్న ప్రభుత్వంలో తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా పదిలక్షల రూపాయలు పెట్టుబడి సాయం క్రింద అందజేస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలను వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసింది



**కొండపల్లి, (జనస్వరం) :** ప్రజాసమస్యలను వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిం దని కొండపల్లి మునిసిపాలిటీ జనసేన పార్టీ కార్యకర్త సిరిపురం సురేష్ అన్నా రు. సోమవారం ఆయన మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీ కొత్తగేటు గ్రామంలో 27వ వార్డుకు సంబంధించిన డ్రైనేజీ కాలువ మూడు నుంచి నాలుగు నెలలుగా పూడిక తీయలేదు. దీని వల్ల విష జ్వరాలు ప్రభలడమే గాక ఇంట్లోకి దోమలు ఈగలు వస్తున్నాయని, చాలా ఇబ్బందికి గురవుతున్నామని స్థానికంగా ఉన్న నివాసితులు తెలియజేశారు. విషయం తెలుసుకుని మునిసిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేసి పారిశుధ్య కార్మికులతో దగ్గర ఉండి పూడిక తీయించినట్లు తెలియజేశారు.

# ప్రతీకారంతోనే ఇప్పటంలో ఇళ్లను కూల్చి వేసిన వైసీపీ ప్రభుత్వం



**విజయనగరం (జనస్వరం) :** జనసేన పార్టీ ఆవిర్భావ సభకు మద్దతు తెలిపి స్థలం ఇచ్చిన ఇప్పటం గ్రామ ప్రజల మీద ప్రతీకారంగా వారి ఇళ్లను కూల్చి వేసిన వైసీపీ ప్రభుత్వం అని విజయనగరం జనసేన నాయకులు అన్నారు. ఇప్పటం వెళ్లకుండా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ని మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయం ముందే నిలువరించే ప్రయత్నం చేసినందుకు నిరసన గా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం ఇంచార్జీ పాలవలస యశస్వి ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 10 గంటలకు విజయనగరం లో కోట జంక్షన్ వద్ద జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయనగరం కార్పొరేట్ అభ్యర్థి మతా గాయత్రి, కృష్ణవేణి, ప్రచార కమిటీ కార్యదర్శి బాబు పాలూరు, మోపాడ అనిల్, లోకల్ బాయ్ ప్రసాద్ రామచంద్ర రాజు, దాసరి యోగేష్, బొబ్బడి చంద్రు నాయుడు, ఎర్నాగుల చక్రవర్తి, పతివాడ చంద్ర శేఖర్, చరణ్, రాజీవ్లో, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలకు నోట్లో మట్టికొడతారా..?

**విజయనగరం (జనస్వరం) :** అయ్యా జగన్మోహన్ రెడ్డి, మీరు అధికారంలోకి రావాలంటే ఎస్సీ, ఎస్టీల ఓట్లకోసం, నమ్మించి.. అధికారం చేజిక్కించుకొని, మా బలహీన వర్గాలకు చెందిన ఇరవై ఎనిమిది సంక్షేమ పథకాలను తీసివేసి, ఆఖరకు అంబేత్కర్ పేరు మీదఉన్న పథకాన్ని తీసి మీరేదో అంబేత్కర్ కన్నా గొప్పలా మీ పెరుపెట్టుకున్న ఘనత మీది కాదా అని అడుగుతున్నామని జనసేన పార్టీ నాయకులు ఆదాడమోహనరావు ధ్వజమెత్తారు. సోమవారం ఉదయం కలక్టేట్లో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. సూర్యకుమారి కి బాదంగి మండలం, వీర సాగగరం గ్రామస్థులకు దాదాపు ముప్పై ఎస్టీ కొండదొరకు చెందిన కుటుంబాలకు, మూడుసంవత్సరాలు పదిహేడు చెరువులను బ్రతడానికి చేపల పెంపకంనకు ఇవ్వగా.. గడువు తీరకముందే, ఆ చెరువులకు అక్కడున్న స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, సర్పంచ్, ఎం.పి.పి., పంచాయితీ సెక్రటరీలు ఆ చెరువులకు మళ్ళీ వెలంపాటవేసి వీళ్ళ నోట్లో మట్టి కొడుతున్నారని, వీరికి మళ్ళీ ఆ చెరువులను చేపల పెంపకానికి ఇచ్చి న్యాయం చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కొండదొరలకు న్యాయం జరిగేవరకు జనసేన తరుపున పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో వీరసాగరం కు చెందిన భదిత కుటుంబాలు హాజరయ్యారు.



# మద్దికెర మండలంలో 20 కుటుంబాల చేరికలు



**పత్తికొండ (జనస్వరం) :** మద్దికేర మండలం నాయకులు, గద్దల రాజు, అశోక్, గద్దల అజయ్, కంబగిరి, లవన్న, ఆధ్వర్యంలో పత్తికొండ జనసేన నాయకులు సిజి రాజశేఖర్ సమక్షంలో జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి 20 మంది బీసీ, ఎస్సీ కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. అనంతరం సిజి రాజశేఖర్ మీడియాతో మాట్లాడుతూ, ఎస్సీ, బీసీ, మైనార్టీ ఓసి కులాలకు సంబంధించిన సల్మాన్, వెంకట రామిరెడ్డి, మహబూబ్ బాషా, సీ.మద్దన్న, ఎస్.హరికృష్ణ, నరేష్, ఎండే రాము, గోపి, భరత్, అనుమేష్, లవన్న, వంశి, కాశిం, రామచంద్ర, , ఉదయ్ మహేష్, శంకర్, వెంకట్, రామంజి, మరియు తదితరులు సోదరులు పార్టీలో చేరడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. రాజకీయంగా ఆర్థికంగా సమాజంలో ఎదుగుదలను కొరకు బడుగు బలహీన వర్గాలను పల్లకిలో ఎక్కించడానికి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారని తెలియజేశారు. పత్తికొండ నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి జనసేన పార్టీతోనే సాధ్యమవుతుంది. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే, జనసేన పార్టీ అధికారంలోకి రావాలని, అధికారం లోకొస్తే కనుక బడుగు, బలహీన వర్గాలకు జనసేన పార్టీలో కీలక పదవులు కూడా ఆయా వర్గాలకే కేటాయిస్తామని హామీ ఇచ్చారు. పత్తికొండ నియోజకవర్గంలో పత్తికొండ టౌన్ నందు రోడ్డు వెడల్పు చేపట్టాలని గత 30 సంవత్సరాలు నుంచి ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్న అదిగో ఇదిగో అంటూ కొలతలతో కాలక్షేపం చేస్తూ ఉన్నారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే నియోజకవర్గంలో రోడ్డు వెడెల్పు కార్యక్రమంలో వెంటనే చేపట్టాలని జగన్ రెడ్డిని కోరుచున్నామన్నారు. నిజంగా ట్రాఫిక్ సమస్య ఉన్నచోట వదిలేసి ఇప్పటం ప్రజలపై కక్ష సాధింపు తప్ప వేరే ఆలోచన లేదన్నారు. ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి రోడ్డు వెడల్పు చేపడతామని పూజ కార్యక్రమాలు చేసి ఇప్పటివరకు రోడ్డు వెడల్పు కార్యక్రమాలు చేపట్టలేదు. మీ గ్రామాలలో మీ వార్డుల లో సమస్యలు ఏమైనా ఉంటే మాకు తెలియజేయండి. వారి తరఫున పోరాడుదాం ప్రజల హృదయాల్లో పవన్ కళ్యాణ్ నిలిచిపోయేలా మనమంతా కలిసి పోరాడుదాం, విజయం సాధిద్దాం అని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.

# విద్యార్థులను పరామర్శించిన జనసేన నాయకులు పేడాడ రామ్మోహన్



**శ్రీకాకుళం (జనస్వరం) :** జిల్లాలోని ఎచ్చెర్ల ఐఐఐటీ కాలేజీలో ఫుడ్ పాయిజన్ జరిగి సుమారు 200 మంది విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. విద్యార్థులను స్థానిక రిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక జనసేన జిల్లా నాయకులు పేడాడ రామ్మోహన్ రావు హాస్పిటల్ కి చేరుకొని అనారోగ్యం పాలైన విద్యార్థులను పరామర్శించారు. అనంతరం సంఘటన గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్యులను విద్యార్థులకు నాణ్యమైన చికిత్సను అందజేయాలని కోరారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఫుడ్ పాయి జన్ జరిగిందని భవిష్యత్తులో ఇలా ంటి ఘటనలు పునరావృతం కాకుం డా ముందు జాగ్రత్తలు తీసుకోవా లని ప్రభుత్వాన్ని సూచించారు.

# పిటిజిలకు ప్రభుత్వ అంత్యోదయ కార్డులు కల్పించాలి

## అరకు జనసేన నాయకులు



**అరుకు (జనస్వరం) :** నియోజకవర్గం మాదల పంచాయతీ పరిధిలో గల నంది వలస గ్రామం మోడల్ కాలనీ వీధిలో ప్రభుత్వం తక్షణమే పిటిజీలకు అంత్యోదయ కార్డు కల్పించాలని జనసేన పార్టీ మాజీ ఎంపిటిసి సాయిబాబా దురియా, అల్లంగి రామకృష్ణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆయా గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో సమావే శమయ్యారు. ఆయా గ్రామంలో విద్యుత్ స్తంభాలు ప్రభుత్వం వేయకపోవడం వల్ల విద్యుత్ లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్టు జనసేన దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం నందివలస మోడల్ కాలనీ వీధిలో విద్యుత్ స్తంభాలు కల్పించి మెరు గైన యుద్ధ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా జనసేన పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గిరిజనులు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగానే జనసేన మాటలు జనసేన సిద్ధాంతాలు గిరిజనులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు మహేష్. చిరంజీవి గ్రామస్తులు పాల్గొన్నారు.

# జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**మంత్రాలయం (జనస్వరం) :** నియోజకవర్గం లక్ష్మరి గ్రామంలో గత వారం రోజుల క్రితం ఏసు అనే జనసేన కార్యకర్త విద్యుత్ షాక్ తో మరణించడం జరిగింది. ఆ కుటుంబానికి జనసేన కార్యకర్తలు, జనసేన నాయకులు కలిసి ఆర్థిక సాయం, ఆ కుటుంబానికి రేషన్ సరుకులు అందించారు. ఆ కుటుంబానికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు ఏసేపు రామాంజనేయులు, హనుమేష్, గణేష్, రమేష్, లక్ష్మణ వీరేశు, గోపాలు, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి నియోజకవర్గంలో KNOW MY CONSTITUENCY - 34వ రోజు



**శ్రీకాళహస్తి (జనస్వరం) :** నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కార దిశగా, పార్టీ బలోపేతం దిశగా నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా ప్రారంభించిన KNOW MY CONSTITUENCY కార్యక్రమంలో భాగంగా 34వ రోజు తొట్టంబేడు మండలం, పిల్లమెడు పంచాయతీలోని దయనేడు హరిజనవాడ, దయనేడు, రాళ్లపల్లి గ్రామాల్లో పర్యటించి ఇంటిటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి, సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ప్రధానంగా గ్రామంకి వెళ్ళే రోడ్ దారుణమైన పరిస్థితి లో గుంతలమయం అయ్యి ఉంది, గ్రామానికి బస్ సౌకర్యం లేదు బస్ కొరకు 3 కి. మీ నడవాల్సిన పరిస్థితి, డ్రైనేజీ కాలువలు లేవు, స్ట్రీట్ లైట్లు లేవు, త్రాగడానికి మంచి నీళ్ళు లేవని వినుత కోట అన్నారు. సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం కొరకు పార్టీ తరపున పోరాడుతామని ఆమె ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు కొప్పల గోపి, నాయకులు రవికుమార్ రెడ్డి, నితీష్, ముడుసు గణేష్, శివ, శీను, తులసి రామ్, జనసైనికులు పాల్గొన్నారు.

## టెక్కలిలో "జనంతో జనసేన" ప్రారంభం



టెక్కలి (జనస్వరం) : నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకువెళ్తూ జనసేన పార్టీ బలోపేతానికి జనంతో జనసేన అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం కోటబొమ్మాళి మండలంలో కురుడు గ్రామంలో కోలువై ఉన్న శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి రామయ్యపేట గ్రామంలో ప్రారంభించడం జరిగింది. ప్రతి గడపకి వెళ్తు, పార్టీ సిద్ధాంతాలు, మేనిఫెస్టో వివరిస్తూ.. ఈసారి ఎన్నికల్లో జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాస్ పై ఓటు వేసి పవన్ కళ్యాణ్ అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ నోట ఈసారి తప్పు చేయమని కళ్యాణతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పడం మా జనసైనికులకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. జనంతో జనసేన కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ నాయకులు మేడిబోయిన సుధీర్, పల్లి కోటేశ్వర రావు, ముడిదాన రాంప్రసాద్ (అడ్వకేట్), వినోద్, చందు, ప్రసాద్, రమేష్, ఉదయ్, శ్రీను, జనార్ధన్, భాస్కర్, గణేష్, అజయ్, పవన్, ఎల్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అధినేతకు, చిల్లపల్లి శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు ఇప్పటం గ్రామ పెద్దలు



మంగళగిరి, (జనస్వరం) : జనసేనపార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో జనసేనపార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్, మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావుని ఇప్పటం గ్రామ పెద్దలు, జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు తదితరులు సోమవారం కలిసి సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇప్పటం గ్రామస్తులు చిల్లపల్లి శ్రీనివాసరావుతో మాట్లాడుతూ ఇప్పటం గ్రామంలో అక్రమంగా ఇల్లులు కూల్చివేత సమస్యపై నిలబడి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి మా సమస్యను తీసుకువెళ్లి జనసేన పార్టీ తరపున మాకు అండగా నిలబడినందుకు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్వయంగా మా గ్రామానికి వచ్చి అండగా నిలబడినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు.

## గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావుని కలిసి అభినందనలు తెలిపిన ఇప్పటం గ్రామ జనసైనికులు



గుంటూరు, (జనస్వరం) : అధికార పార్టీ వారు ఇప్పటం గ్రామంలో అన్యాయంగా జరిపిన కక్ష సాధిం పుల్లో భాగంగా రోడ్డు విస్తరణ అనే నేపంతో గ్రామంలో ఇళ్లను కూల్చివేయడం అలాగే కొందరిపై అక్రమ కేసులు బనాయిం చటం విషయాలు మనకు తెలిసినవే. గత నెల 31వ తారీకున పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఇప్పడం గ్రామంలో పర్యటనలో కరెంటు తీయించారు. తర్వాత మన ఫ్లెక్షిలను చించి వేయడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షుల సలహాతో మేము పోలీస్ కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. మరుసటిరోజు ఉద యం అధికార పార్టీ నాయకులు మా ఇళ్లను రోడ్డు విస్తరణలో భాగంగా కూల్చి వేయాలని చూస్తున్నారని తెలిసి వెంటనే వాటికి సంబంధించిన పేపర్లను రెడీ చేపించి మా చేత హైకోర్టు న్యాయవాది చిదంబరం దగ్గరకు పంపించారు. తర్వాత రోజు ఉదయం 6 గంటలకు రోడ్డు విస్తరణలో భాగంగా ప్రోక్లైన్లు రావడం జరిగింది. ఆ విషయాన్ని వెంటనే గాదె వెంకటేశ్వరరావుకి తెలియజే యడం జరిగింది. తర్వాత మమ్మల్ని అరెస్టు చేసి స్టేషన్ కు తీసుకెళ్లారని తెలుసుకొని వెంటనే దుగ్గిరాల పోలీస్ స్టేషన్ కి వచ్చి అక్కడ సిఐతో మాట్లాడి మమ్మల్ని ఇప్పటం గ్రామానికి తీసుకొచ్చి మా కుటుంబాల అందరినీ కలిసి అందరికీ మనోధైర్యం ఇచ్చినందుకు మేము ఎప్పుడు ఫోన్ చేసి వెంటనే స్పంది ంచి మాకు ధైర్యాన్ని ఇచ్చిన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావుకి మన స్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. అలాగే మా గ్రామానికి వచ్చి మాకు వెన్నుదండగా నిలిచిన రాష్ట్ర జనరల్ సెక్రటరీ బోనబోయిన శ్రీని వాస్ యాదవ్, మా నియోజకవర్గ ఇంఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాస్ లకు, మాకు, మన పార్టీకి అండగా ఉన్న రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, మండల అధ్యక్షులకు, గ్రామ అధ్యక్షులకు, నగర అధ్యక్షులకు మరీ ముఖ్యంగా వీర మహిళలకు, జనసైనికులకు అందరికీ పేరు పేరునా మా ఇప్పటం గ్రామం తరుపున అందరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు.

# వైసీపీ ఎన్నికల గుర్తు ఫ్యాన్ తీసేసి జెసిబి గుర్తు పెట్టుకోండి

- కూల్చివేతలతో ప్రారంభమైన ప్రభుత్వం కూలిపోక తప్పదు..
- జగన్ రెడ్డి మాట్లాడితే నా అక్కా నా చెల్లెమ్మలు అని అంటారు అయితే మీరు జెసిబిలు పెట్టి కూల్చుతున్న ప్రతిచోట అక్కాచెల్లెమ్మల గోడు వినపడలేదా..
- కేంద్రం డబ్బుతో కట్టిన టిట్కో ఇళ్లను కూడా లబ్ధిదారులకు ఇవ్వకుండా వాటికి వైసీపీ రంగులు వేయడం తప్ప జగన్ రెడ్డి చేసింది ఏమీ లేదు
- వైసిపి అవినీతిని బయట పెట్టేందుకు ఈనెల 12,13,14 తేదీలలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సోషల్ ఆడిట్ చేయబోతున్నాం..
- ప్రజలను దోచుకు తింటూ వారిని రోడ్డున పడేస్తున్న వైసిపి ప్రభుత్వం..
- రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత




అనంతపురం (జనస్వరం) : జనసేన పార్టీ మహిళా కార్యాలయం అనంతపురం నందు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు నిలువరించలేని పోలీసు వ్యవస్థ వైసీపీ అవినీతి ప్రభుత్వానికి కొమ్ముకాస్తూ ఉన్నదని అన్నారు. ప్రజల పక్షాన అండగా నిలబడడానికి ఇప్పటం గ్రామానికి వచ్చిన మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని అడుగడుగునా అడ్డుకోవడం ప్రజాస్వామ్యం గొంతు నొక్కడమేనని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా రోడ్లు వేయలేని వారు గుంతలు పూడ్చలేని వాళ్లు రహదారులు విస్తరణ పేరుతో కనీసం బస్సు సౌకర్యం లేని ఇప్పటం గ్రామానికి రోడ్ల విస్తరణ పేరుతో 55 ఇళ్లులను కూల్చివేయడం వైసిపి ప్రభుత్వం కక్షపూరిత చర్య. అదేవిధంగా ప్రధాన రహదారి నుంచి ఇప్పటం గ్రామానికి వెల్లేదారి 30 అడుగులే ఉంటే అది విస్తరించలేని ఈ ప్రభుత్వం ఇప్పటం గ్రామంలో 60 నుంచి 70 అడుగులు ఉన్న రహదారి విస్తరించడానికి ప్రజల ఇల్లు కూల్చిందంటే ఇది ముమ్మాటికి కక్షపూరిత చర్యనే అని అన్నారు. ప్రజలు జనసేన పార్టీ ఆవిర్భావ సభ జరుపుకోవడానికి స్థలం ఇచ్చారన్న నెపంతో వైసీపీ ప్రభుత్వం ఇప్పటం గ్రామంపై కక్ష పెంచుకుని వారి ఇల్లులను కెల్చేసిందని తెలియజేశారు. అయితే మహాత్మా గాంధీ, పీవీ నరసింహారావు, ఇందిరా గాంధీ, అబ్దుల్ కలాం, గార్లు నంది విగ్రహాలను తెలగించి రాజశేఖర్ రెడ్డి విగ్రహం తొలగించక పోవడం ముమ్మాటికి నియంత చర్యనే అని తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా! వైసిపి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలే లక్ష్యంగా వారిని అనగదొక్కడానికి అనంతపురం జిల్లా కుందుర్పి మండలం వడ్డేపాల్యంలో 2013 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చింది. ఆ స్థలాలకి పొజిషన్ సర్టిఫికెట్ కూడా వారి దగ్గర ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం చేతనైతే వారికి ఇల్లు కట్టించాల్సింది పోయి పేదల పూరి గుడిసెలు, పశువుల పాకలు, గడ్డివాములు వేసుకుని ఉన్న స్థలాలను రాత్రికి రాత్రి జెసిబి లు పెట్టి కూలుస్తున్నారు. వైసిపి చోటా నాయకులను అక్కడికి రంగంలోకి దించి పేదల స్థలాల్లో ప్రభుత్వ భవనాలను నిర్మించాలని చూస్తున్నది. గత నెల అక్టోబర్ 21వ తేదీన బాధితులు హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని ఈనెల 11వ తేదీన విచారణ ఉన్నప్పటికీ ఈ లోగానే వాళ్లు గుడిసెలను కూల్చడమేంటని వైసీపీ వారు తమ ఇళ్ల స్థలాలు లాక్కుంటున్నారని బాధిత మహిళలు ఆత్మహత్య ప్రయత్నం చేసినా కూడా పట్టించుకోకుండా ఈ వైసీపీ నాయకులు దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. దీనిని జనసేన పార్టీ తరపున మేము తీవ్రంగా ఖండిస్తున్నాము బాధితులకు జనసేన పార్టీ అండగా ఉండి వారికి న్యాయం జరిగే విధంగా పోరాడతామని తెలియజేశారు. జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవరాయుడు, నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి, వీర మహిళలు సరోజమ్మ శైలజ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## "గరుడాచలం నాయుడు" అనే మహానుభావుడు పేద ప్రజల కోసం ఇచ్చిన స్థలాలపై మీ పెత్తనం ఏంటి?

### గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు

గుంటూరు, (జనస్వరం) : గుంటూరు జిల్లా బాపట్ల నియోజకవర్గంలో తూర్పు సత్రం 1858 లో "గరుడాచలం నాయుడు "అనే మహానుభావుడు బీద ప్రజల కోసం టౌన్ లో 22 ఎకరాలు భూమిని అదేవిధంగా ఈ ప్రాంతంలో 92 ఎకరాల వ్యవసాయ భూమిని దానంగా ఇచ్చి వాటిపై వచ్చే ఆదాయాన్ని ఇక్కడ ప్రజలకు ఉపయోగపడే విధంగా అంటే ఇక్కడ నివసించే ప్రజలు చనిపోయిన తర్వాత వారి యొక్క కర్మకాండలు చేసుకునే విధంగా ఒక ట్రస్ట్ ఏర్పాటు చేయడమైనది. తరువాత కాలంలో ఈ ట్రస్ట్ ప్రభుత్వం ఎండోమెంట్ వాళ్ళ తీసుకోవడం జరిగింది. ఆ తరువాత రాజకీయ నాయకులు కన్ను పడి 22.38 సెంట్లు ఉన్న భూమి ఈ రోజుకి కేవలం 5 ఎకరాలుగా ఉన్నది. మిగతా 15 ఎకరాలు ఎటు పోయినాయి కూడా తెలియని పరిస్థితి. ఎవరు ఆక్రమించుకున్నారు అనేది తేలాల్సిన విషయం. ఇప్పుడు ఉన్న 5 ఎకరాలు రాజకీయ నాయకులు తమ సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారు. అలాగే ఈ స్థలాన్ని తమ సొంత స్థలంగా ప్రైవేటు వ్యక్తులకు లీజులకు ఇస్తూ వాటిపై వచ్చే ఆదాయం ఎటు పోతున్నాయో కూడా తెలియని పరిస్థితిలో ఇక్కడ వ్యవహరిస్తున్నారు. ఈ విషయంపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో మేము ఈఓ శ్రీనివాసరావుని కలసి వీటిపై ఆరా తీయడం జరిగింది. వారు చెప్పేదేమిటంటే ఇక్కడ 5 ఎకరాల్లో 1.58 సెంట్లు ఎమ్మెల్యే బంధువులకు ఒక సంవత్సరానికి లీజుకు ఇవ్వడం జరిగిందని మిగతా స్థలం అంతా మా చేతుల్లోనే ఉందని వారు తెలియజేశారు. కానీ లీజు తీసుకున్నవారు ఉన్న స్థలాన్ని మొత్తంలో క్రష్టర్లతో నింపేసి ఇష్టం వచ్చిన విధంగా చేస్తున్నారు. ప్రజల కర్మకాండలు చేసుకునే విధంగా ఇక్కడ ఎటువంటి సౌకర్యం లేకుండా ఉంది. త్వరలో ఇక్కడ ఎలాంటి అసౌకర్యాలు కల్పించకుండా చూస్తానని ఈఓ శ్రీనివాసరావు చెప్పడం జరిగింది. అలా జరిగని పక్షంలో జనసేన పార్టీ ప్రజల పక్షాన నిలబడి అవసరమైతే రోడ్డు ఎక్కి ధర్నా చేస్తామని వారిని హెచ్చరించడం జరిగింది. ఈ విషయమై డిస్టిక్ ఎండోమెంట్ వారికి రిప్రజెంటేషన్ కూడా ఇవ్వటానికి బయలుదేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ జిల్లా నాయకులు అడపా మాణిక్యాలరావు, గుంటుపల్లి తులసికుమరి, నామన శివన్నారాయణ, తాళ్లూరి అప్పారావు, సూర్య, కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీ కృష్ణ, మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్రబాబు, గంగరాజు, కారిమూరి అంజనేష్, అరమళ్ళ సుజిత్, గోగన ఆదిశేషు, జిడుగు మాధురి జనసైనికులు పాల్గొన్నారు.



## పార్వతీపురం - సీతానగరం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన విస్కృత స్థాయి సమావేశం ఏర్పాటు




పార్వతీపురం, (జనస్వరం) : పార్వతీపురం నియోజకవర్గ నాయకులు సీతానగరం పార్టీ కార్యాలయంలో విస్కృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పార్వతీపురం, సీతానగరం, బల్జిపేట మండలాల నుంచి అధిక సంఖ్యలో నాయకులు, జన సైనికులు మరియు వీర మహిళలు పాల్గొనడం జరిగింది. వైసీపీ అరాచకాలను అడ్డుకోవడంలోనూ, ప్రజా సమస్యలపై పోరాడటంలోనూ, పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిని చేయడంలోనూ, వైసీపీ గూండాలను తరిమి కొట్టడంలోను.. మనదంతా ఒకే మాట – ఒకే బాట అనే నినాదంతో ముందుకు వెళ్లాలని తీర్మానం చెయ్యడం జరిగింది. మనస్పర్థలకు చోటు లేకుండా ఐక్యమత్యంతో అంచెలంచెలుగా ఎదిగి ప్రణాళిక బద్దంగా పని చేసి వ్యూహాత్మకంగా ముందుకు అడుగులు వేసి పార్వతీపురం నియోజకవర్గంలో జనసేనానిని గెలుపించుకొని పవన్ కళ్యాణ్‌కి బహుమతిగా ఇద్దాం – పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. అలాగే కొద్ది రోజులుగా ఈ రౌడీ వైసీపీ ప్రభుత్వం పవన్ కళ్యాణ్ పర్యటనలను అడ్డుకోవడం, ఆయనపై హత్యా ప్రయత్నాలు జరుగుతున్న మౌనంగా ఉండటం, పవన్ కళ్యాణ్‌కి అండగ నిలిచిన ఇప్పటం గ్రామ ప్రజల ఇళ్ళను కక్షపూరితంగా కూల్చేయడం, వాళ్ళకి అండగా నిలవడానికి వెళ్తున్న పవన్ కళ్యాణ్‌ని అడ్డుకోవడం పై రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ నిరసన తెలుపుతూ నినాదాలు చెయ్యడం జరిగింది. కు పార్టీ మీద ఉన్న ప్రేమతో నియోజక వర్గ నలుమూలల నుంచి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ఇంతటి విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలియజేశారు.

# ప్రలోభాలకు గురి చేస్తే అన్యాయం.. న్యాయమవుతుందా..!!!

- ఇల్లు, డబ్బు, చదువుతో చిన్నారికి న్యాయం జరిగేనా..!
- కన్న ప్రేమ.. ప్రలోభాలకు లొంగిపోయిందా..?
- విజయవాడ చిన్నారి అత్యాచార ఘటనపై ఎన్నో చిక్కు ముడులు
- నిందితుడి అచూకి తెలిపేందుకు అసక్తి చూపని పోలీసులు
- స్థానికంగా ఉండే ప్రజలను బెదిరింపులకు గురిచేస్తున్న నిందితుడి కుటుంబ సభ్యులు
- వివరణ అడుగగా చిరునవ్వు చిందిస్తున్న పోలీసులు
- తమ పరిధిలోని ఆంశం కాదని తేల్చిచెప్పిన పోలీసులు
- న్యాయం జరిగి తీరాలంటూ బాధిత కుటుంబానికి అండగా స్థానికులు
- స్థానిక ఎమ్మెల్యే పరామర్శకు వస్తేనే మిగతా వైసీపీ నాయకులు వస్తారా..?



**విజయవాడ, (జనస్వరం) :** రెండు రోజుల క్రితం విజయవాడ నడిబొద్దున తొమ్మిదేళ్ల చిన్నారిపై అరవై ఏళ్ల కామాంధుడు ఆత్యాచార ఘటనకు పాల్పడిన సంగతి తెలిసిన విషయమే. ఈ ఘటనతో విజయవాడ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడి0ది. నిందితుడిని స్థానికులు ఆదివారమే పోలీసులకు అప్పగించినప్పటికి సోమవారం రాత్రికి కానీ కేసు నమోదు చేయకపోవటం గమనార్హం. ఇదిలా ఉంటే స్థానికంగా ఉండే ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు సైతం పరామర్శకు వెళ్లకపోవడం ప్రజలను అలోచింపజేస్తుంది. ఇదిలా ఉంటే మంగళవారం విజయవాడ పాత ప్రభుత్వ అసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శకు ఆలస్యంగా రావటం వెనకు కారణం ఏంటని స్థానిక ప్రతినిధులు తెలుసుకునేందుకు ప్రయత్నించగా సొంత పనిమీద హైదరాబాద్ వెళ్లినట్లు తెలిసింది. ఇదిలా ఉంటే విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఇంటికి కొద్ది దూరంలోనే సంఘటన చోటు చేసుకుంది. కానీ, దీనిపై మేయర్ కనీస స్పందించనులేదు. అయితే మంగళవారం ముకుమ్ముడి పాత ప్రభుత్వ అసుపత్రికి చేరుకుని చిన్నారి తల్లిదండ్రులకు ఇల్లు, డబ్బు, చదువు అనే ప్రలోభాలను ఆశ చూపి ఘటనను పక్కదారి పటేలా చేశారని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. సోమవారం వరకు తన బిడ్డకు న్యాయం జరిగాలని పోరాడిన.. మంగళవారానికి ప్రభుత్వం అన్ని విధాలా అదుకుంటుందని హామీ ఇచ్చారని చెప్పటం స్థానికులను విస్తుపోయేలా చేస్తుంది. అలాగే నిందితుడిని ఏ స్టేషన్‌లో పెట్టారు..? వారి కుటుంబ సభ్యుల స్పందన ఏంటి..? స్థానికంగా ఉండే ప్రజలను బెదిరింపులకు గురి చేస్తున్న కుటుంబ సభ్యులపై ఏ రకమైన చర్యలు తీసుకున్నారు..? అనే విషయంపై పోలీసులను వివరణ కోరగా చిరునవ్వులు చిందిస్తూ అది తమ పరిధిలో ఉండే అంశం కాదని తేల్చిచెప్పి వారిని శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అయినప్పటికి బాధిత కుటుంబానికి అండగానే ఉంటామని వారు ధైర్యంగా ముందుకు వచ్చారు. నిందితుడికి మాత్రం కఠినంగా శిక్షించాలని, వారు ఉంటున్న ఇంటిని తక్షణమే ఖాళీ చేయించాలని డిమాండ్ చేశారు. దీనికి పోలీసులు స్పందిస్తూ రెండు, మూడు రోజుల్లో ఇళ్లు ఖాళీ చేయిస్తామని, నిందితుడికి శిక్ష అయితే తప్పదని హామీ ఇచ్చారు. చిన్నారికి జరిగిన అన్యాయం ప్రలోభాలతో న్యాయం జరుగుతుందో లేదో వేచి చూడాలి.

# పిచ్చి మద్యంతో వైసీపీ ప్రజల ప్రాణాలు తీస్తుంది

## పవనన్న ప్రజాబాటలో జనసేనపార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని 176వ రోజున 42వ డివిజన్ ఖుద్దూస్ నగర్ 4వ వీధిలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ తామొస్తే రాష్ట్రంలో ఎక్కడా మద్యం దొరక్కుండా మద్యనిషేధం చేస్తామన్న వైసీపీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో పిచ్చి మద్యాన్ని ప్రవేశపెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో దొరికే మద్యం తాగే వారిలో అనారోగ్య సమస్యలు అధికం అవుతున్నాయని, అనేక చోట్ల ఈ మద్యానికి బానిసైన వారు పలువురు రాత్రులు గుండె పెట్టేసి నిద్రలోనే చనిపోయిన ఉదంతాలు ఉన్నాయని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీను అమలు చేయకుండా ఇలా ప్రజల ప్రాణాలను హరిస్తున్న వైసీపీకి బుద్ధి చెప్పాలని ప్రజల్ని కోరారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయ్యాక ఇలాంటి ఎక్సైజ్ పాలసీ ఉండదని, ఏరులై పాడుతున్న పిచ్చి మద్యానికి చరమగీతం పాడి మద్యపాన నియంత్రణ విధానాలు తీసుకొస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్రం ఇచ్చిన ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్‌ను స్వాగతిస్తున్నాం

**నెల్లూరు (జనస్వరం) :** చేతికి వచ్చిన పంటను గ్రేడ్ చేసి మొదటి శ్రేణి బయట రాష్ట్రాలకు ఇతర దేశాలకు తరలిస్తున్నట్టు ఎంతో మేధో శక్తి గల అగ్ర వర్ణాల పిల్లలు తమ ప్రతిభకు తగ్గ అవకాశాలు రావడం లేదని ఇతర రాష్ట్రాలకు దేశాలకు తరలిపోవడం జరుగుతున్నదని నెల్లూరు జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అన్నారు. అగ్రవర్ణాలకు వెనుకబడిన వారికి అందే విధంగా ఈ డబ్ల్యూ ఎస్ ఇవ్వడం 10 శాతం ఇవ్వడం అనే ది శుభపరిణామమే అని అన్నారు. జనసేన పార్టీ మొదటి నుంచి చెప్తుంది కులమతాలకు అతీతంగా ఉచిత విద్య వైద్య విధానాలను ప్రవేశపెడతామని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆ రోజున ఉన్న ఆర్థిక పరిస్థితులు వెనుకబడిన వర్ణాలను దృష్టిలో ఉంచుకొని కొన్ని సంవత్సరాలు మాత్రమే అందుబాటులో ఉండేటట్లు భారత రాజ్యాంగ రూపొందించబడింది.. కానీ ఇప్పటికీ అదే విధంగా కొనసాగుతుంది. దానిని సమీకరించాల్సిన పరిస్థితి ఉంది. అగ్రవర్ణాలకు చెందిన వారు ఎందరో విద్యా, ఉద్యోగాలు అనేక ఇబ్బందులకు గురై ఇతర దేశాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి. అందునా 50 శాతం ఉన్న ఓసీల్లో దాదాపుగా 25 శాతం పైబడిన కాపులకు జగన్ రెడ్డి కాపులకు ఐదు పర్సెంట్ రిజర్వేషన్ ఇవ్వక వారిని మోసం చేశారు. రాష్ట్రంలో కాపులకు ఐదు పర్సెంట్ కూడా వర్తించపర్తింపజేసేటట్లు చూడాలని కోరుతున్నానని కోరారు.



# కర్నూలు మేయర్ బి.వై రామయ్య నోరు అదుపులో పెట్టుకో

## ఆళ్ళగడ్డ జనసేన నాయకులు

**ఆళ్ళగడ్డ (జనస్వరం) :** జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు మైలేరి మల్లయ్య మీడియాతో మాట్లాడుతూ కర్నూలు మేయర్ బి. వై రామయ్య పవన్ కళ్యాణ్‌ను వ్యక్తిగతంగా దూషించడాన్ని తీవ్రంగా ఖండించారు. పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల మీద మాట్లాడుతుంటే బి. వై రామయ్య మేయర్ పదవిలో ఉండి, పవిత్రమైనటువంటి అయ్యప్ప మాలలో ఉండి పవన్ కళ్యాణ్‌ను సన్యాసి, వెధవ అని సంబోధించడం అయ్యప్పమాల ధరించిన వ్యక్తి ఇలా నోటికి వచ్చినట్టు బూతులు మాట్లాడడం అయ్యప్ప భక్తుల మనోభావాలను కించపరచడం కాదా అని ప్రశ్నించారు. వ్యక్తిగతంగా దూషించడం మీకే కాదు మాకు కూడా బూతులు వస్తాయని, కానీ మా నాయకుడు ఆ సంస్కారం నేర్పించలేదని, పవిత్రమైనటువంటి అయ్యప్ప మాలలో ఉన్నారు కనుక వ్యక్తిగతంగా దూషించడానికి మా సంస్కారం అడ్డు వస్తుందని తెలియజేశారు. కర్నూలు ప్రజలు బి.వై రామయ్యను మేయర్‌గా ఎన్నుకున్నది కర్నూలు అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కరిస్తారని ప్రజలు మిమ్మల్ని కార్పొరేటర్లగా ఎన్నుకున్నది డ్రైనేజీ వ్యవస్థను, కర్నూలు సిటీ అభివృద్ధికి తోడ్పడాలి గాని పవన్ కళ్యాణ్‌ను వ్యక్తిగత దూషణల కోసం మీకు పదవి ప్రజలు ఇవ్వలేదని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ ప్రజల సమస్యల మీద ప్రజల తరఫున పోరాటం చేస్తుంటే వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు వ్యక్తిగత దూషణలతో కాలం గడిపే బదులు



మంత్రులు, ఎమ్మెల్యేలు మీకు ఇచ్చిన మంత్రి పదవులను బాధ్యతాయుతంగా నిర్వహించి ప్రజా సమస్యలను పరిష్కారం దిశగా పనిచేయాలని పవన్ కళ్యాణ్ ను వ్యక్తిగత దూషిస్తే ప్రజా సమస్యలు తీరవని హెచ్చరించారు. 2019 ఎలక్షన్లలో మేనిఫెస్టోలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాల్మీకిలను (బోయ) కులస్తులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చారు కదా మరి వాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్చారా? ఎప్పుడైనా సీఎం జగన్‌ని అడిగారా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యల మీద కర్నూలు సిటీ అభివృద్ధి మీద దృష్టి పెట్టండి కానీ, బడుగు, బలహీన వర్గాల రాజ్యాధికారమే దిశగా పనిచేస్తున్న పవన్ కళ్యాణ్ ను విమర్శిస్తే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. వైసీపీ ప్రభుత్వం ఇప్పటం గ్రామంలో రోడ్డు వెడల్పులో భాగంగా ఇల్లు కోల్పోయిన బాధితులకు ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సాయం ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, బావికాడి గుర్రప్ప, సజ్జల నాగేంద్ర, దూలం చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ఆచంట నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలభిషేకం

**ఆచంట (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పగో జిల్లా సెక్రెటరీ చిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ మంగళగిరి ఇప్పటం గ్రామంలో కేవలం రాజకీయ కక్షతో జనసేనపార్టీ సభకు స్థలాలు ఇచ్చారనే అక్కసుతో రైతులు ఇల్లు ఆకారణంగా కూల్చివేస్తే మా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటం గ్రామంలో పర్యటించి వారి పరిస్థితులు చూసి చలించి ఎవ్వరైతే ఇల్లును కోల్పోయారో వారికి ప్రతి ఒక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేయడానికి పవన్ కళ్యాణ్ ముందుకు రావడం శుభపరిణామన్నారు. అందుకు సంఘీభావంగా ఆచంట నియోజకవర్గం వల్లూరు గ్రామంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటానికి జనసైనికులు పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయుకులు తోట తాతజీ, కడిమి శ్రీనివాస్, యేడిద తేజా విగ్నేష్, పంపన శ్రీనివాస్, బెల్లంకొండ ప్రసాద్, కటుంగ హేమంత్, అడబాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ ఇసుక మాఫియా మూలంగా నెల్లూరు సిటీ మునిగిపోతోంది

## కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు (జనస్వరం) :** సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని 177వ రోజున 42వ డివిజన్ ఖుద్దూస్ నగర్ 5వ వీధిలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇసుక మాఫియా ఆగడాలు మూడేళ్ళలో విపరీతంగా పెరిగిపోయాయన్నారు. పెన్నా నదిని ఇష్టప్రకారం తవ్వేస్తూ గుల్ల చేస్తున్నారని, గతేడాది నెల్లూరు సిటీ, కోవూరులోని పలు ప్రాంతాలు మునిగిపోవడానికి కారణం ఈ వైసీపీ ఇసుక మాఫియానే అని అన్నారు. ఇసుక మాఫియాని తయారు చేసిన వైసీపీ కారణంగానే గతేడాది అన్నమయ్య డ్యామ్ పగిలిపోయిందని, సోమ శిల ప్రమాదంలో పడిందని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ వైసీపీ ఇసుకాసురులు రెచ్చిపోతున్నారని, ఇసుక మాఫియాను ఆపకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామన్నారు. నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ఈ ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తూ ప్రతి నెలా కోట్లు గడిస్తున్నారని, గతేడాది నగరం మునిగిపోవడానికి కారణంగా నిలిచారని, ఈ ఏడాది కూడా పరిస్థితిలో ఏమాత్రం మార్పు లేదని, నమ్మి ఓట్లేసిన ప్రజలంటే అనిల్ కు లెక్కే లేదని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజలంతా వైసీపీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో నెల్లూరు సిటీ నియోజకవర్గంలో గెలిచేది జనసేన పార్టీనే అని, తాము గెలిచాక పెన్నా నది పరిరక్షణ చర్యలు చేపడతామని, ఇసుక మాఫియాకి అడ్డుకట్ట వేస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరకు - నంది వలస మోడల్ కాలనీ వీధిలో విద్యుత్ స్తంభాల పరిష్కారానికి ఐటిడిఏ పిఓ హామీ



**అరకు (జనస్వరం) :** అరకు నియోజకవర్గం మాదాల పంచాయతీ పరిధిలో గల నంది వలస (పిటిజి) మోడల్ కాలనీ వీధిలో విద్యుత్ స్తంభాల పరిష్కారాన్ని ఐటిడి పిఓ హామీ ఇచ్చినట్టు జనసేన పార్టీ మాజీ ఎంపీటీసీ సాయిబాబా, దురియా శ్రీరాములు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదల పంచాయితీ నందివలస (పిటిజి) మోడల్ కాలనీ గ్రామంలో ఇటీవల జనసేన పార్టీ ఆయా గ్రామంలో పర్యటనలో భాగంగా గ్రామస్తులతో సమావేశమైన సం దర్భంలో ఆయా గ్రామంలో విద్యుత్ స్తంభాలు లేక తీవ్రంగా ఇబ్బంది పడు తున్నట్టు జనసేన పార్టీ దృష్టికి తీసుకొని రావడంతో పాటు, పలుమార్లు అధికా రులు దృష్టికి పెట్టినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చిన జనసైనికులు నేడు పాడేరు ఐటీడీఏ పిఓని కలిసి తక్షణమే ఆయా గ్రామంలో విద్యుత్ స్తంభాలు కల్పించి, విద్యుత్ సౌకర్యం కల్పించగలరనివినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఐటిడిఏ పిఓ తన సొంత నిధులతో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## తిరుపతిలో జనసేన నేత కిరణ్ రాయల్ అరెస్టు అప్రజాస్వామికం



**తిరుపతి (జనస్వరం) :** తిరుపతిలో జనసేన నేత కిరణ్ రాయల్ అరెస్టు అప్రజాస్వామికమని ఆయనను వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జనసేన నాయకులు అన్నారు. రాజంపేట నియోజకవర్గ పరిధిలోని టి.సుండుపల్లి మండల కేంద్రంలో డాబి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఆయన విగ్రహానికి వినతిపత్రం అందజే సారు. వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర వైసీపీ ప్రభుత్వ పాలకులకు నాయకులకు బుద్ధి జ్ఞానం ప్రసాదించాలని కోరుతూ.. అదేవిధంగా జనసేన నాయకుల పైన అక్రమ అరెస్టులు నిర్బంధాలు చేస్తే ప్రతి నియోజకవర్గం, మండలాల్లో వైసీపీ నాయకులను అడ్డుకుంటామని జనసేన తరపున హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్, మచ్చ లక్ష్మి నారాయణ, రాజగోపాల్, శ్రీనివాస్ రాజు, వీరామహిళ రెడ్డిరాణి, మణికు మార్, శివ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కరించరా.. మహాప్రభో..!



**అరకు (జనస్వరం) :** నియోజకవర్గం మాదగడ పంచాయతీ పరిధిలో గల బోడుగూడ గ్రామంలో తక్షణమే డ్రైనేజ్ సమస్య పరిష్కరించాలని జనసేన మాజీ ఎంపీటీసీ సాయిబాబా దురియా, అల్లంగి రామకృష్ణ, బంగారు రాజు కొర్ర, జల్లెడి సంతోష్ ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం జనసేన పార్టీ బృందంగా ఏర్పడి బోడుగూడ గ్రామం లో పర్యటించి, ముందుగాను గ్రామస్తులతో సమావేశమై సమస్యల పట్ల చర్చిం చారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య నెలకొందని, ఇళ్ల పట్టాలిచ్చి నేటి వరకు ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వలేదని జనసేన పార్టీ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన జనసేన పార్టీ మాజీ ఎంపిటి సాయిబాబా దురియా గొప్పలు చెప్పుకుంటున్న ఈ వైయస్సార్ ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వకుండా ఇళ్ల పట్టా లకి పరిమితం చేసి చేతులు దులుపుకుంటున్న ఇటువంటి దౌర్భాగ్య పరిస్థితి జగన్ రెడ్డి నాయకత్వంలో మేము చూస్తున్నామని తెలిపారు. గిరిజనుల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నామని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం డ్రైనేజీ మరియు కనీస సదుపాయం కల్పించలేని పరిస్థితిలో నెలకొందని ప్రభుత్వంపై ఎదవ చేసి మాట్లాడారు. తక్షణమే డ్రైనేజ్ సమస్య పరిష్కరిం చాలని ఈ సందర్భంగా జనసేన పార్టీ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని తీసుకెళ్లారు. కావున రాష్ట్రంలో నిత్యం ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడుతున్న జనసేన పార్టీకి 2024లో పవన్ కళ్యాణ్‌కి ముఖ్యమంత్రి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగానే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిర సన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జనసేన బృందం డ్రైనేజీ లేక నీటి నిల్వతో ఉన్న కాలువను పరిశీలించారు. జనసేన పార్టీ జన సైనికులు కృష్ణ. గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలు రాష్ట్రంలోనే పెద్ద స్కాం

- **ఈ నెల 12, 13, 14 తేదీల్లో "జగనన్న ఇళ్లు - పేదలందరికీ కన్నీళ్లు" జనసేన సామాజిక పరిశీలన కార్యక్రమం**
- **గతం నిర్వహించిన #GoodMorning_CMSir తరహాలోనే ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు**
- **జగనన్న కాలనీల పేరిట పేదవాడికి జరిగిన ఆన్యాయం జరుగుతుంది**
- **#JagananaMosam హ్యాష్ ట్యాగ్‌తో ఫోటోలు, వీడియోలు అప్‌లోడ్ చేయండి**
- **జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన మహేష్**

**విజయవాడ, (జనస్వరం) :** జగనన్న కాలనీలు రాష్ట్రంలోనే పెద్ద స్కాం అని స్థానిక పశ్చిమ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన మహేష్ అన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 12, 13, 14 తేదీల్లో "జగనన్న ఇళ్లు - పేదలందరికీ కన్నీళ్లు" జనసేన సామాజిక పరిశీలన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జగనన్న కాలనీల పేరిట పేదవాడికి జరిగిన ఆన్యాయం జరుగుతుందన్నారు. #JaganannaMosam హ్యాష్ ట్యాగ్‌తో ఫోటోలు, వీడియోలు అప్‌లోడ్ చేసి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2-12-20న ఇచ్చిన జీవో నెంబర్ 9లో నవరత్నాల కింద పేదలందరికీ ఇళ్లు అని చెప్పారని, 28.30 లక్షల మందికి ఇళ్లు నిర్మాణం, మొదటి దశలో 15.10లక్షల మందికి అని ప్రకటించుకున్నారని, జూన్ 2022 మొదటి దశ, 2023 జూన్ కి రెండో దశ పూర్తి చేస్తామని చెప్పుకున్నారని, పవన్ కళ్యాణ్ సోషల్ ఆడిట్ కార్యక్రమం ప్రకటించగానే వైయస్ నేతల్లో భయం పట్టుకుందని, సజ్జల, జోగి రమేష్, కొడాలి నాని వంటి వారు మీడియా ముందుకు వచ్చి అవాస్తవాలు చెబుతున్నారని, 17 వేల కాలనీలు అని చెప్పుకుంటున్న వైసీపీనేతలు.. కనీసం 17 కాలనీలు అయినా పూర్తి చేశారా అని ? పేదలందరికీ 28 లక్షల ఇళ్ళ నిర్మాణం అని చెప్పింది వాస్తవం కాదా ? అని, నిన్న సజ్జల, మంత్రులు 21.25లక్షల ఇళ్లే కడుతున్నట్లు చెప్పారని, మరి ఈ ఏడు లక్షల ఇళ్లు ఏమయ్యాయో ఎవరు సమాధానం చెబుతారని, ఆ ఇళ్లు ఎటు వెళ్లాయి, ఎవరు మింగేశారో వాస్తవాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితి ప్రజలకు చెప్పేందుకే జనసేన సోషల్ ఆడిట్ చేపడుతుందని, గడపగడపకూ వెళ్లే ఎమ్మెల్యేలను, మంత్రులను ప్రజలు కూడా నిలదీయాలని, జగనన్న కాలనీల్లో పెద్ద ఎత్తున స్కాం జరిగిందనేది వాస్తవం అని, ఇంత పెద్ద ఎత్తున అవినీతి జరిగిన పథకం ఇదే అని, భూముల కొనుగోళ్లల్లో ఎకరానికి పది నుంచి ఇరవై లక్షలు పెంచి జగన్ అండ్ కో పది కోట్లు దోచుకున్నది వాస్తవమా కాదో సమాధానం చెప్పాలని, స్థలాలను చదను చేస్తామని చెప్పి నాలుగు వేల కోట్లు దోచుకుంది వాస్తవమని, మౌలిక సదుపాయాలకోసం 34వేల కోట్ల రూపాయలు కేటాయించామన్నారని ఒక పైపు లైన్ వేశారా, కరెంటు స్తంభం వేశారా.. కనీస వసతులు కల్పించారా అని, ఇవేమీ ఎక్కడా కనిపించడం లేదని మరి 34వేల కోట్లు ఎక్కడకి వెళ్లాయి సమాధానం చెప్పాలన్నారు. 2019 ముందు సిమెంట్ బస్తా ధర 190 ఉంటే.. 450 చేశారని, భారతి సిమెంట్ మాత్రమే జగనన్న కాలనీల నిర్మాణాలకు వాడుతున్నారని, సిమెంట్ కంపెనీలను సిండికేట్ చేసి, బస్తాకు యాభై రూపాయలు చొప్పున పది వేల కోట్లు జగన్ కి ఇచ్చారని, మొత్తం మీద జగనన్న కాలనీల నిర్మాణం పేరుతో యాభై వేల కోట్లు దోచేశారని, ఇంటి నిర్మాణం కోసం లక్షా యనభై వేలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని, 14లక్షల పై చిలుకు ఇళ్ల కోసం కేంద్రం అనుమతి మంజూరు చేసిందని, అయినా అడ్డగోలుగా పేదల సొమ్మును జగన్ అండ్ దోచుకున్నారని, జగనన్న కాలినీలు పేరుతో స్మశాన వాటికలు ఏర్పాటు చేస్తున్నారని, ప్రజలను అప్పులు ఊబిలోకి నెట్టేసే ప్రయత్నమే అని, జనసేన చేపట్టిన సోషల్‌ఆడిట్ లో వారి అవినీతి బాగోతం బయట పడుతుందనే కంగారు పడుతున్నారని, పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసేందుకు సజ్జల నుంచి.. మంత్రులు, ఎమ్మెల్యేల వరకు క్యూలు కడుతున్నారని, ఉద్యోగులు, వ్యాపారుల ఆదాయం పడిపోయిందని, జగన్ అండ్ కో ఆదాయం పదింతలు అయ్యిందని, ప్రజలు కూడా గుడ్డిగా నమ్మడం కాదు. వాస్తవాలు ఆలోచించి జగన్ కి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పొట్నూరి శ్రీనివాస్ రావు, ఎస్.రాము గుప్తా, కొరగంజి వెంకటరమణ, షేక్ అమీ ర్ భాష, ఎన్.ప్రదీప్ రాజ్, జల్లి రమేష్, రెడ్డిపల్లి గంగాధర్, ఏలూరు సాయి శరత్, సోమి గోవింద్, నగర అధికార ప్రతినిధి స్టాలిన్ శంకర్, నగర కమిటీ సభ్యులు సయ్యద్ మొబిన, బొట్టా సాయి కుమార్ గన్ను శంకర్, ఎస్ నరేష్, వసంత కుమార్, ఏ. విజయ్ కుమారి, అమ్మవారి ధార్మిక మండలసభ్యులు బద్దన ప్రసాద్, ఆర్ రమాదేవి, రాళ్లపూడి గోవింద్, జనసేన నాయకులు రాజేష్, రాజా నాయుడు, పీ. శివ, బావిశెట్టి శ్రీను సామి మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఏళ్ళు గడుస్తున్న పూర్తి కానీ కేటీ రోడ్ నిర్మాణం

- **గత డిసెంబర్ లో మంత్రి బొత్సా చేతుల మీదుగా శంకుస్థాపన**
- **ఏడాది కాబోతున్న.. ఇంకా నిర్మాణ దశలోనే**
- **ఇబ్బందులకు గురవుతున్న వాహన చోదకులు, ప్రజలు**
- **రోడ్డు నిర్మాణం పూర్తి అయితే చిన్నపాటి వర్షానికి సైతం ముంపునకు గురయ్యే అవకాశం**
- **త్వరగా పూర్తి చేయాలనే ఆలోచనతో డ్రైనేజ్, పైపులైన్ల సమస్యలను పక్కన పెట్టిన వైనం.**
- **ప్రజల ఇక్కట్లు అధికారులకు పట్టవా..!**
- **ముందు చూపులేకుండా పనులు చేయిస్తున్న స్థానిక ఎమ్మెల్యే**
- **ఇదేనా అభివృద్ధి.. ఇదేనా మీ పనితీరు..?**
- **జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి, నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ ధ్వజం.**

**విజయవాడ, (జనస్వరం) :** స్థానిక వన్ టౌన్ లోని కేటీ రోడ్ నిర్మాణ పనులకు బుధవారం జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన వెంకటమహేష్ పరిశీలించారు. ఈ క్రమంలో 51వ డివిజన్ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రావు,50వ డివిజన్ అధ్యక్షులు రెడ్డిపల్లి గంగాధర్ జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనుల గురించి, వాటి వల్ల వచ్చే సమస్యల గురించి వివరించారు. అనంతరం పోతిన మహేష్ మాట్లాడుతూ కేటీ రోడ్డు నిర్మాణం కోసం గత ఏడాది డిసెంబర్ లో మంత్రి బొత్స సత్య నారాయణ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన సంగతి అందరికి విధితమే. శంకుస్థాపన చేసి ఏడాది గడిచిన ఇంకా నిర్మాణ పనులు నత్తనడకన నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. అలాగే పాత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ పైపులైన్లను తొలగించకుండా యధావిధిగా రోడ్డు నిర్మాణం చేపడితే భవిష్యత్తులో వాటిని తొలగించాల్సి వచ్చినపుడు వేసిన రోడ్డు ఏమి చేస్తారని ప్రశ్నించారు. రోడ్డు నిర్మాణం పూర్తి అయితే మహంతిపురం మొత్తం ముంపునకు గురవుతుందని అధికారులు ఆ మాత్రం తెలియకుండా ఎలా ముందుకు సాగిస్తున్నారు? అని ప్రశ్నించారు. నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోనే నడిపిస్తూన్నామని గొప్పలకు పోయే స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్‌కు ఆ మాత్రం ముందు చూపు లేకపోవటం శోచనీయమన్నారు. ఇదేనా మీ అభివృద్ధి.. ఇదేనా మీ పనితీరు.. అని అన్నారు. ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకుని రోడ్డు నిర్మాణ పనులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత రాష్ట్ర కార్యదర్శి నెమల సంజీవరావు, నగర అధికార ప్రతినిధి స్టాలిన్ శంకర్, పిల్లా శివ, రెడ్డిపల్లి నవీన్, సబిన్కర్.నరేష్, చిరంజీవి, రాజు, పి దుర్గారావు, మణికంఠ, కళ్యాణ్ సోమి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అరెస్ట్‌లతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న వైసీపీ ప్రభుత్వం

**చిత్తూరు (జనస్వరం) :** అణగతొక్కే కొద్ది పైకి లేచేదే జనసైన్యం అని జనసేన చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏ. పి. శివయ్య అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ఏమి చేయలేక పార్టీ కేడర్ ను అరెస్టుల పేర్లతో ప్రభుత్వం అణగా తొక్కలని చూస్తుందని ఏ. పి. శివయ్య ఓ పత్రిక ప్రకటనలో వెల్లడిచారు. జనసేన నేతలను, కార్యకర్తలను కానీ ఈ అధికార పార్టీ, ప్రభుత్వం ఎంత అణగా తొక్కాలానీ చూస్తే అంత పైకి ఏదుగుతారన్నారు. ఇటీవల జరిగిన సంఘటనల వరుస క్రమం చూస్తూ ఉంటే అధినేత పవన్ కళ్యాణ్‌ను, జనసేన పార్టీని నాశనం చేయాలని అధికార పార్టీ చూస్తున్నదని అభిప్రాయపడ్డాడు. అయితే జనసేన పార్టీ దినదిన భివృద్ధి చెందతుందని, ప్రధాని నరేంద్రమోడీ స్థాయి వ్యక్తుల ప్రతేక్య గుర్తుంపు చూసి అధికార పార్టీ వెన్నులో వణుకుపుడుతుంది అన్నారు. అందుకే ఆందోళనలో ఏమి చేస్తున్నారో తెలియక అధికారాన్ని చేజార్చుకునేందుకు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. ఇటువంటి దుశ్చర్యలలో భాగంగానే చిత్తూరు జిల్లాలో డాక్టర్ యుగంధర్ పొన్న, కిరణ్ రాయల్ వంటి నేతల అరెస్టులకు పాల్పడుతున్నారన్నారు.



# జగనన్న ఇల్లు పేదలకు కన్నీళ్లు : చిల్లపల్లి శ్రీనివాసరావు

- అడ్రస్ ప్రూఫ్ లేకుండా చేసిన సీఎం జగన్
- మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేరు
- జనవాసాలకు దూరంగా జగనన్న కాలనీలు
- ఇటువంటి మౌలిక సదుపాయాలు లేకుండా జగనన్న కాలనీలు



**మంగళగిరి, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 'జగనన్న ఇళ్లు – పేదలందరికీ కన్నీళ్లు' జనసేన సామాజిక పరిశీలన కార్యక్రమంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు శనివారం మంగళగిరి మండలం, ఆత్మకూరు జగనన్న కాలనీని పరిశీలించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగనన్న కాలనీవాసులు మంగళగిరి ఇంచార్జ చిల్లపల్లి శ్రీనివాసరావుతో మాట్లాడుతూ "మాకు కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని, మమ్మల్ని తీసుకొచ్చి పొలాల మధ్యలో స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టుకోమని, ఆ కాలనీకి వైసిపి వాళ్లు జగనన్న కాలనీ అని పేరు పెట్టుకుని, మాకు ఎటువంటి వసతులు లేకుండా చేశారని, సాయంత్రం అయితే చాలు మద్యం తాగి రోడ్డు మీద వచ్చే వాళ్ళని అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, మాకు రక్షణ లేకుండా పోతుందని, మా కాలనీకు రావడానికి కనీసం రోడ్లు లేక, మంచినీటి, వైద్య సదుపాయం, మా సమస్యలు వినిపించుకుంటానికి ఒక సచివాలయం, రక్షణ సిబ్బంది లేకా ఇబ్బంది పడుతున్నాం" అని వివరించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ "మౌలిక సదుపాయాలు అయినటువంటి వైద్యం, విద్య, రక్షణ ప్రభుత్వ సిబ్బంది అందుబాటులో లేరు మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేరని ఇక్కడి ప్రజలు అంటున్నారని, అత్యవసర సమయాల్లో వైద్యం అందక వైద్య సదుపాయాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని, సీఎం జగన్ ఇంటిదగ్గర సెక్యూరిటీ నెపంతో తొలగించిన వారిని జగనన్న ఇంటి పథకం కింద మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో 12 ఎకరాల స్థలంలో వైయస్సార్ జగనన్న కాలనీ ఏర్పాటు చేశారు. స్థానిక శాసనసభ్యులు ఆర్కే వారికి రెండు సెంట్ల భూమిలో ప్రభుత్వ ఖర్చులతో ఇంటి నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ కాలనీకి వెళ్లడానికి నేషనల్ హైవే నుండి ఉన్న కరకట్ట రోడ్డు లేదా మంగళగిరి తెనాలి రాహదారులు మాత్రమే ఈ రెండు రహదారులు పూర్తిగా ఎర్ర మట్టి రోడ్లు వర్షాకాలంలో ప్రయాణం ప్రమాదకరం మంగళగిరి – విజయవాడ నుండి ఎలాంటి రవాణా సౌకర్యాలు లేని ప్రదేశం పూర్తి నిర్మాణం ప్రభుత్వం చేసి ఇవ్వకుండా 1,80,000 మాత్రమే అవి కూడా విడతల వారీగా ఇస్తున్నారు. ఈ 1,80,000 కూడా కేంద్ర ప్రభుత్వం పథకం కింద ఇచ్చేవే గ్రామ సచివాలయం లేదు అలాగే ఆత్మకూరు పంచాయతీ కింద కాలనీ ఆ గ్రామానికి వెళ్ళడానికి కూడా రహదారి లేదు. ఈ జగనన్న కాలనీలలో సరైన తాగునీరు సదుపాయం లేదు స్థానిక బోరు నుండి వచ్చే నీటి వలన అక్కడి పిల్లలకు పెద్దలకు చర్మ సంబందిత వ్యాధులతో అనారోగ్యం పాలవుతున్నారు. జగనన్న కాలనీలోని కుటుంబాలకు అసలైన మౌలిక సదుపాయాలు భద్రత ఆరోగ్యం విద్యా వైద్యం మంచినీళ్లు మొదలగు ముఖ్య సదుపాయాలు లేవు సచివాలయ సిబ్బంది గాని, వాలంటీర్ వ్యవస్థ గాని, వీరికి లేదు ముఖ్యంగా ప్రయాణ సదుపాయం లేదు డ్రైనేజీ వ్యవస్థ చాలా అధ్వానంగా ఉంది. దాని వలన అక్కడి ప్రజలకు అనారోగ్యం చిన్నారులకు అంగన్వాడి స్కూల్ మరియు పాఠశాలలు కూడా లేవు. జనవాసాలకు దూరంగా కనీస మౌలిక సదుపాయాలు లేకుండా గిట్ల మమ్మల్ని అడివిలో పడవేసినట్టు అక్కడ ప్రజలు తెలియజేస్తున్నారు. చాలా గృహాలు ఇంకా నిర్మాణ పునాది పనులను నిలిచిపో యాయి. ప్రభుత్వం ఇచ్చే రూ.1,80,000 కనీసం పునాది కూడా ఏర్పడటం లేదు. కొందరైతే ఇళ్ల స్థలం కేటాయించినప్పటికీ కట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రభుత్వం ఆత్మ కూరు వైయస్సార్ జగనన్న కాలనీ వాసులకు రోడ్డు రవాణా, రక్షణ, విద్య, వైద్యం, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించాలని మంగళగిరి నియో జకవర్గ జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, రాష్ట్ర జనసేన పార్టీ ఐటీ విభాగం కోఆర్డినేటర్ చవ్వాకుల కోటేష్ బాబు, మంగళగిరి – తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీ రావు, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు, మంగళగిరి మండల అధ్య క్షులు వాసా శ్రీనివాసరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు, మంగళగిరి – తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ మైనార్టీ సెల్ కో ఆర్డినేటర్ షేక్ సుభాని, మంగళగిరి పట్టణ మైనార్టీ నాయకులు షేక్ కైరుల్లా, మంగళగిరి మండల ఉపాధ్యక్షులు బత్తినేని అంజయ్య, నాగభూషణం, మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి అప్పికట్ల శివ బాబు, మంగళగిరి పట్టణ సీనియర్ నాయ కులు కొండపాటూరి చంద్రశేఖర్, తాడేపల్లి మం డల ఉపాధ్యక్షులు జోసెఫ్ తంబి, బేతపూడి గ్రామ నాయకులు వాసా శివన్నారాయణ, మంగళగిరి నియోజకవర్గ ఐటీ విభాగం కోఆర్డినేటర్ రాకేష్, మంగళగిరి పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జొన్నాదుల పవన్ కుమార్, మంగళగిరి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ లేళ్ళ సాయి నందన్, చిల్లపల్లి యూత్ అధ్యక్షులు మేకల సాయి, జన సైనికులు వెంకటేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతిని త్వరలోనే ఎండగడతాం



**పాయకరావుపేట, (జనస్వరం) :** ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అవినీతిపై త్వరలోనే నిజానిజాలను వెలికి తీసి అవినీతిని ఎండగడతామని రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్, యూత్ అధ్యక్షులు గెడ్డం చైతన్య పేర్కొన్నారు. ఈ మేరకు వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన ఆదేశాల మేరకు నాయకులు గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో ఈ నెల 12, 13, 14, తేదీలలో అన్ని సచివాలయాల్లో పేదల ఇళ్లపై చర్చించి నిజాలను వెలికి తీసి ప్రజలకు తెలియజేస్తామని అన్నారు. అదే విధంగా ఒక నిమిషం తగ్గకుండా వైయస్సార్ ప్రభుత్వం చేపడుతున్న అవినీతిని వీడియో చేసి ఫేస్ బుక్, ట్విట్టర్, సోషల్ మీడియాలో పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి విషయాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజలకు అన్యాయం జరగకుండా మాట్లాడుతుంటే అతనిపై బురదలో కార్యక్రమం చేయడం సమంజసం కాదని త్వరలోనే జనసేన పార్టీ సత్తా చూపిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కం దొర, పల్లి దుర్గారావు,ఆచంట దొర, పులగాపురి అప్పల నరస, రాజా రమేష్, బొండ సత్యనారాయణ, శివలంక నాగమల్లి, నల్లల రత్నాజీ, కర్రీ బాబురావు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నన్న ఇల్లు అతి పెద్ద స్కాం

### ఆమదాలవలస జనసేన ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు

ఆమదాలవలస, (జనస్వరం) : ఆమదాలవలస జనసేనపార్టీ ఆఫీసులో జరిగిన ప్రెస్ మీట్ లో ఆమదాలవలస జనసేన ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇస్తున్న జగన్నన్న ఇల్లు అతిపెద్ద స్కాంగా జనసేనపార్టీ నమ్ముతుందని,భూమి కొనుగోలు, మౌలిక వసతుల కల్పనలో వేలకోట్ల అవినీతి జరిగిందని తెలిపారు. ఈ నెల 12,13,14 వ తేదీలలో జనసేనపార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో నాదెండ్ల మనోహర్ సూచనలతో రాష్ట్రవ్యాప్తంగా "జగన్నన్న ఇల్లు –పేదలందరికి కన్నీళు" అనే కార్యక్రమం ద్వారా ౘజగన్నన్న మోసం అనే నినాదంతో సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర ప్రజలందరికీ తెలిసేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 28.30 లక్షల ఇల్లు నిర్మిస్తామని చెప్పి మొదట విడతగా 15.10 లక్షల ఇల్లు జూన్ 2022కి పూర్తి చేస్తా అన్నారు కానీ జూన్ దాటి ఐదు నెలల గడుస్తున్నా రాష్ట్రంలో ఒకలక్ష యాభై వేల ఇల్లు మాత్రమే పూర్తి చేసారని తెలిపారు. ఈ ఇళ్ల నిర్మాణం కోసం 68 వేల 677ఎకరాల భూమిని 23 వేల 500 కోట్లతో కొనుగోలు చేసారని అలాగే మౌలిక సదుపాయాల కోసం 34 వేల కోట్లు ఖర్చు చేసినట్లుగా చెప్పారని కానీ ఏ ప్రాంతంలో కూడా జగన్నన్న కాలనీలో కనీసం రోడ్డు, డ్రైనేజీ, వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దయనీతి పరిస్థితిని సోషల్ మీడియా వేదికగా 12,13 తేదీలలో రాష్ట్ర ప్రజలకు తెలియజేసి 14 వ తేదీన సోషల్ ఆడిట్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ఆమదాలవలస నియోజకవర్గ నాలుగు మండలాలలో జనసేన నాయకులు, కార్యకర్తలతోను జరుపుతామని తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో ఆమదాలవలస జనసేన నాయకులు పైడి.మురళి మోహన్, గంగు కోటేశ్వరరావు, రాము, బొగ్గు సురేష్, అశోక్, పాల్గొన్నారు.




## దళితుల భూముల కోసం పోరాటం చేస్తాం

**మైలవరం, (జనస్వరం) :** మూలపాడు గ్రామానికి చెందిన తరతరాలుగా వస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ లంక సొసైటీ భూములను కొంతమంది దళారులు, రాజకీయ నాయకులు ఆక్రమణ చేస్తున్నారని గ్రామ ప్రజలు సమాచారం ఇవ్వడంతో విషయం తెలుసుకున్న జనసేనపార్టీ మండల అధ్యక్షుడు పోలిశెట్టి తేజ, రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇంఛార్జ్ అక్కల రామ్మోహన్ దీక్షా శిబిరం వద్దకు చేరుకొని వారికి మద్దతు ప్రకటించడం జరిగింది. అంతే కాకుండా జనసేనపార్టీ లీగల్ సెల్ ద్వారా ఈ విషయాన్ని కలెక్టర్ వద్దకు తీసుకువెళ్లి బాధిత ఎస్సీ, ఎస్టీ, బీసీ కుటుంబాలకు తమ వంతు బాధ్యతగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగబాబు, ప్రవీణ్, వెంకట్ స్వామి, కృష్ణ, బాలు పాల్గొన్నారు.




### ఎంప్లాయిమెంట్ సర్వే ముసుగులో

## ఓటర్ల వివరాలు సేకరిస్తున్న వాలంటీర్లు

**దారం అనిత**




**చిత్తూరు (జనస్వరం) :** ఎంప్లాయిమెంట్ సర్వే ముసుగులో వాలంటీర్లు ఓటర్ల వివరాలు అడుగుతున్నారని చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత ధ్వజమెత్తారు. ఆమె మాట్లాడుతూ ఎంప్లాయిమెంట్ సర్వే ముసుగులో గ్రామ వార్డు వాలంటీర్లు కొన్ని రోజులగా ఇంటింటికి వెళ్లి అడుగుతున్నారని అన్నారు. పట్టబద్రులు మీ ఇంట్లో ఉన్నారా ? వాళ్ళు ఏం చేస్తున్నారు పట్టబద్రుల ఓటర్ల జాబితాలో వారు పేరు నమోదు చేసుకున్నారా ? ఏ రాజకీయ పార్టీ పైన ఆసక్తి చూపిస్తున్నారు అనే ప్రశ్నలు అడుగుతున్నారు. ఈ వివరాలన్నీ వాలంటీర్లు తెలుసుకోవలసిన అవసరం వారికి ఏంటి? నిజంగా ఎంప్లాయిమెంట్ సర్వేనైతే పట్టభద్రుల రాజకీయ ఆసక్తిల గురించి ఎందుకు అడుగుతున్నారు. ఇది ఎన్నికల విధుల్లో వాలంటీర్లు భాగస్వామ్యం కాదా ఇంత జరుగుతున్న ఎన్నికల సంఘం ఎందుకు పట్టించుకోవడం లేదు. రాజకీయ పార్టీల నుండి ఫిర్యాదులు అందినప్పుడల్లా వాలంటీర్లకు ఓటర్ నమోదు సహా ఏ విధమైన ఎన్నికల పనులను అప్పగించొద్దు అంటూ ఆదేశాలు ఇవ్వడం తప్ప వాటి అమలుకు ఎందుకు పట్టించుకోవట్లేదు. వాటిని బేఖాతరు చేస్తున్న వాలంటీర్లను విధులనుండి ఎందుకు తొలగించడం లేదు. వారికి బాధ్యతలు అప్పగిస్తున్న అధికారులపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోవట్లేదు. వాలంటీర్లు ఇంటింటికి తిరిగి ఓటర్లుగా నమోదు చేయించాలి. శాసనమండలిలో ప్రకాశం నెల్లూరు చిత్తూరు కడప అనంతపురం కర్నూలు శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం పట్టభద్రుల నియోజకవర్గాలకు త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. వాటికి సంబంధించి ఓటర్ నమోదు ప్రక్రియ సాగుతోంది గ్రామ వార్డు వాలంటీర్లు కొన్ని రోజులగా పట్టుబద్రుల వివరాలు సేకరించడం వారి పేరుతో ఓటర్ నమోదు కోసం దరఖాస్తు నింపటం దరఖాస్తులన్నీ సేకరించి సంబంధిత అధికారులకు ఇవ్వడం వంటివి చేస్తున్నారు. వైసీపీకు అనుకూలమైన పేర్లు మాత్రమే ఓటర్ల జాబితాలో చేర్చి ప్రతిపక్ష పార్టీలకు మధ్య మద్దతు ఇచ్చే వారి పేర్లు చేర్చకుండా చూసేందుకే వాలంటీర్లను వినియోగిస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఎంప్లాయిమెంట్ సర్వే పేరుతో వాలంటీర్లు నిర్వహిస్తున్న సర్వే ఎన్నికలను ప్రభావితం చేయటమే అవుతుంది. ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## ఇళ్లను పూర్తిచేశామని చెబుతూ పేదలను మోసం చేస్తున్నారు : పేడాడ రామ్మోహన్



**ఆముదాలవలస (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అందవలసిన నియోజకవర్గంలోని ఆముదాలవలస మండలం గాజుల కొల్లివలసలో ప్రభుత్వం అందజేసిన జగనన్న ఇళ్ల స్థలాలను జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్ రావు పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం లక్షలాది ఇళ్లను మంజూరు చేశామని, ఇప్పటివరకు దాదాపు 50 శాతం ఇళ్లను పూర్తిచేశామని చెబుతూ పేదలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. చాలాచోట్ల ఇప్పటివరకు పనులు కూడా పూర్తిగా ప్రారంభం కాలేదని కానీ ప్రభుత్వం పూర్తి చేసినట్లు చెబుతున్నారని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద విడుదల చేస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్నట్టు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో ఈ యొక్క ఇళ్ల స్థలాలను పర్యటించి వీరందరికీ న్యాయం జరిగేలా జనసేన పార్టీ తరఫున పోరాటం చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కార్యకర్తలు జన సైనికులు పాల్గొన్నారు.





# జగనన్న కాలనీలు కాదు ఇవి - జగనన్న మోసాలు

- నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఒక్క ఇంటిని కూడా ప్రభుత్వం కట్టివ్వలేదు, ఒక్కో ఇంటికి ఏడున్నర లక్షలు ఖర్చు పెట్టి మూడు ఇళ్ళను లబ్ధిదారులు కట్టుకున్నారు
- మూడు కాలువల బినామీ కాంట్రాక్టుల కోసం పేదల ఇళ్ళు పగలగొట్టిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ఏ ఒక్కరికైనా ఇల్లు నిర్మించి ఇచ్చారా?
- గత ప్రభుత్వంలో పూర్తైన టిడ్కో గృహాలను కూడా పేదలకు ఇవ్వలేదు
- వైసీపీ రంగుల కాగితాలతో ఇచ్చిన ఇళ్ళ పట్టాలు ప్రజలకు నాలుక గీక్కునే దానికి కూడా పనికిరావట్లేదు
- ప్రజల ఇళ్ళ నిర్మాణం కోసం ఇచ్చిన మూడు ఆప్షన్లు ఏమయ్యాయి?
- జగనన్న కాలనీలు రాష్ట్రంలోనే అతిపెత్త కుంభకోణం
- వెంకటేశ్వపురం భగత్ సింగ్ కాలనీ వద్ద గల జగనన్న కాలనీని పరిశీలించిన జనసేనపార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నేడు నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జగనన్న కాలనీల్లో గృహాల నిర్మాణ తీరుపై జనసేనపార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి సోషల్ ఆడిట్ నిర్వహించారు. జగనన్న కాలనీల్లో పేదలకు ఇచ్చే గృహాల నిర్మాణం ఏ దశలో ఉందో పరిశీలించి మీడియాతో మాట్లాడిన అనంతరం ఆయన 180వ రోజు పవనన్న ప్రజా బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్ళలో వైసీపీ ప్రభుత్వం కేవలం అబద్ధాలతోనే కాలం నెట్టుకువస్తోందని అన్నారు. 2019 ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్ రెడ్డి గారు తాము అధికారంలోకి వస్తే ఏడాది లోపే రాష్ట్రంలో ఇళ్ళు లేని పేదలందరికీ ఉచితంగా ఇళు ్ళ నిర్మిస్తాం అని చెప్పారని, అధికారంలోకి వచ్చాక ఓ సారి ఉగాదిలోపు అన్నారని, మరోసారి దీపావళి అని, అటుపై క్రిస్ మస్ అని, తర్వాత రంజాన్ లోపు అని, ఇలా తడవకో పండుగ పేరు చెప్తూ కాలం వెళ్లదీస్తూ వచ్చారన్నారు. వైసీపీ రంగుల్లో ఉండే కరపత్రాలు ముద్రించి ఇవిగో ఇళ్ళ పట్టాలు అని అనేకమందికి ఇచ్చారని, ఇప్పుడా పత్రాలు నాలుక గీసుకునే దానికి కూడా పనికి రావట్లేదు అని ఎద్దేవా చేశారు. ప్రజలకు మూడు ఆప్షన్లు ఇచ్చిన ప్రభుత్వం, ప్రజలు ప్రభుత్వమే కట్టివ్వాలి అనే మూడో ఆప్షన్ ఎంచుకుంటే వాలంటీర్ల చేత లబ్ధిదారుల వాటా అనే రెండో ఆప్షన్ పెట్టించి మోసం చేసారని, ఈ విషయం ప్రజలందరికీ అర్థం అయిందని అన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గం లో గత ప్రభుత్వంలో కట్టిన టిడ్కో ఇళ్ళను ఇప్పటికి కూడా పేద లబ్ధిదారులకు ఇవ్వలేదని, పైపెచ్చు ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ మూడు కాలువలకు గోడ కట్టించే తన బినామీ కాంట్రాక్టు కోసం వందలాది పేదల ఇళ్ళు కూలగొట్టారని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఇళ్ళ నిర్మాణాలకు వచ్చే వాటా సొమ్మును కూడా వైసీపీ ప్రభుత్వం తినేసిందని అన్నారు.

నేడు వెంకటేశ్వరపురం వద్ద ఉన్న జగనన్న కాలనీలో తాము ఆడిట్ జరిపితే కేవలం మూడు ఇళ్ళు నిర్మించి ఉన్నారని, అవి కూడా లబ్ధిదారులు ఒక్కో ఇంటిని ఏడున్నర లక్షల తో కట్టుకున్నారని, ఆరు గృహాలకు బేసుమట్టం అయిందని, మరికొన్ని పునాదుల దశలో ఉన్నా యని, అనేక ఇళ్ళకి సూచిక చూపే హద్దు రాళ్ళ కూడా లేవని కేతంరెడ్డి వివరించారు. ఇవి జగనన్న కాలనీలు కాదని, జగనన్న మోసాలు అని ప్రజలం దరికీ అర్థం అవుతోందని, రానున్నది పవనన్న ప్రభుత్వమే అని, నెల్లూరు సిటీలో ఇళ్ళు లేని పేదలందరికీ ఇళ్ళు కట్టిస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక జన సేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి
వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..
phone pe / google pay
UPI id : janaswaram@ybl